# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

గురువారం 24, ఆగస్టు 2023 | 16 పేజీలు


## వికలాంగులకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం




16లో...

### సర్కారు బడుల్లో సృజనాత్మకత పెంపునకు

# నూతన విధానాలతో బోధన

2లో...



టీచర్స్ ఇన్నోవేషన్ రెపోసిటరీ పోర్టల్‌ను ఏర్పాటు చేసిన ప్రభుత్వం

నూతన పద్ధతుల్లో బోధించే ఉపాధ్యాయులకు దరఖాస్తుల ఆహ్వానం

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** సర్కారు బడుల్లో విద్యార్థులకు సృజనాత్మకత పెంచడానికి నూతన విధానాలతో బోధనపై ప్రత్యేక దృష్టి సారించింది. గతేడాది నుంచే తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక తరగతుల పిల్లలకు వినూత్నంగా బోధిస్తున్నారు. ఈక్రమంలో ఉపాధ్యాయుల్లో కొత్త ఆలోచనలు, సృజనాత్మకత, సామర్థ్యాలు పెంచేందుకు ప్రత్యేకంగా 'టీచర్స్ ఇన్నోవేషన్ రెపోసిటరీ' (టిఐఆర్)అనే పోర్టల్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.



### జయహో చంద్రయాన్-3

# జయహో భారత్

కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త: బుధవారం సాయంత్రం దక్షిణ ధ్రువంపై విక్రమ్ ల్యాండర్ జాబిల్లుపై కాలు మోపింది. సాయంత్రం 5:44 గంటలకు ల్యాండింగ్ ప్రక్రియ మొదలై 6:04 గంటలకు చంద్రుడిపైన కాలుపెట్టి మన భారత్ చరిత్రను సృష్టించింది. బుధవారం నుండి 14 రోజుల వరకు జాబిల్లిపై రోవర్ పరిశోధనలు జరపనుందని ఇస్రో తెలియజేసింది.

నగరంలోని కోరా జాన్సన్ పాఠశాల యాజమాన్యం చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్ రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగళ సంతోష్‌రెడ్డిలు భారత్ సాధించిన చంద్రయాన్-3 విజయంపై ఇస్రోకి అభినందనలు తెలియజేశారు. ఇలాంటి ఘనత మన భారత్‌కే సాధ్యమని పేర్కొన్నారు.

2లో..

### మద్యం విక్రయ కేంద్రాల వద్ద యజమానులు

# పటిష్ట చర్యలు తీసుకోవాలి



కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ కమీషనరేట్ వ్యాప్తంగా కొనసాగుతున్న బార్లు, మద్యం దుకాణాలు, పర్మిట్ రూములలో ఎలాంటి భద్రతా చర్యలను తీసుకోకుండా నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లయితే చట్టపరంగా కేసులు నమోదు చేసి, చర్యలు తీసుకుంటామని పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు అన్నారు.

2లో..

### పకడ్బందీగా దరఖాస్తు నమోదు చేసేలా

# ధరణి సహాయ కేంద్రం తోడ్పాటు

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** భూ సమస్యలు ఉన్న వారు ధరణి పోర్టల్‌లో పకడ్బందీగా దరఖాస్తు చేసుకునే విధంగా ధరణి సహాయ కేంద్రం తోడ్పాటు అందిస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ధరణి సహాయ కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధరణి సహాయ కేంద్రం వద్ద అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామానికి చెందిన పెండ్యాల మహేష్ సమస్యను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.



ధరణి సహాయ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

2వ పేజీలో...

# సర్కారు బడుల్లో సృజనాత్మకత పెంపునకు నూతన విధానాలతో బోధన

మొదటి పేజి తురువాయి..

తెలంగాణ రా ష్ట్ర ఇన్నోవేషన్ సెల్ (టిఎస్ఐసి) వారు పాఠశాల విద్యాశాఖ సహకారంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నూతన పద్ధతులతో బోధించే వారి నుంచి దరఖాస్తులనూ ఆహ్వానిస్తున్నారు.

వీటిలో ఉత్తమమైనవి ఎంపిక చేసి పురస్కారాలనూ అందించనున్నారు. ఇప్పటివకే అనేక మంది ఉపాధ్యాయులు వేర్వేరు పద్ధతుల్లో బోధిస్తున్నారు. సొంతంగా తయారుచేసిన బోధన ఉపకరణాలు, కథలు, ఆటల రూపంలో పాఠ్యాంశాలను చెబుతున్నారు. విద్యార్థులను క్షేత్రస్థాయికి తీసుకెళ్లి పాఠ్యాంశాల్లోని విషయాలపై అవగాహన కల్పిస్తున్నారు. కొందరు పర్బువల్ విధానంలో వివరిస్తుంటే.. మరికొందరు సొంతంగా వీడియోలు రూపొందించి డిజిటల్ తరగతుల్లో బోధిస్తున్నారు. ఇలాంటి ఉపాధ్యాయులకు టిఐఆర్ ఓ వేదికగా మారనుంది. వినూత్నంగా పాఠాలు చెప్పేవారి విధానాలను ఈపోర్టల్ నిక్షిప్తం చేయొచ్చు.

**మొదలైన రిజిస్ట్రేషన్లు...** టిఐఆర్ పోర్టల్‌లో ఆసక్తిగత ఉపాధ్యాయులు రిజిస్ట్రేషన్లు చేసుకునే ప్రక్రియ మొదలైంది. ఇంటింటి ఇన్నోవేటర్; స్కూల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ కార్యక్రమాలతో యువ ఆవిష్కరణ వేత్తలు, బాలబాలికలను ప్రోత్సహిస్తున్నట్లుగానే ఉపాధ్యాయులను వినూత్న బోధనలో ప్రోత్సహించనున్నారు. విద్యారంగాభివృద్ధికి చేస్తున్న ఆలోచనలను వారు టిఎస్‌టిఐఆర్. తెలంగాణ. గౌ.ఇన్ అనే వెబ్‌సైట్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్లు చేసుకోవాలి.

**ఆసక్తి గల ఉపాధ్యాయులు ముందుకురావాలి...** ఆసక్తిగల ఉపాధ్యాయులు టీచర్స్ ఇన్నోవేషన్ రెపోసిటరీ కోసం ముందుకు వచ్చి ఎక్కువ సంఖ్యలో రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని, ఈకార్యక్రమం ద్వారా భావితరాలకు ఉపయోగపడే మరిన్ని ఆలోచనలు, ఆవిష్కరణలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని సంబంధిత అధికారులు చెబుతున్నారు.

# మద్యం విక్రయ కేంద్రాల వద్ద యజమానులు పటిష్ట చర్యలు తీసుకోవాలి






మొదటి పేజి తురువాయి..

బార్లు, మద్యం దుకాణాలు, పర్మిట్ రూంలో యజమానులు కనీస పర్యవేక్షణ భద్రత చర్యలు తీసుకోవాలని తీసుకోకపోవడం వల్ల నేర సంఘటనలు జరుగుతున్నాయని చెప్పారు. బుధవారం కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలో పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావులు సంబంధించి శాఖలకు చెందిన అధికారులు, మద్యం దుకాణాల, బార్ల యజమానులు, పర్మిట్ రూముల నిర్వహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు మాట్లాడుతూ.. మద్యం విక్రయాలు జరుపుతున్న వ్యాపారులు ఎక్కడ ఎటువంటి గొడవలు, నేర సంఘటనలు జరగకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. మద్యం విక్రయాలు జరిగే ప్రతి కేంద్రం వద్ద యజమానులు సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. ఏవైనా గొడలు ఇతర రకాల సంఘటనలు జరిగేందుకు అవకాశం ఉన్నట్లయితే వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. మద్యం విక్రయదారులు ఎలాంటి గొడవలు, అల్లర్లు జరగకుండా నియంత్రణ చర్యలు తీసుకునే బాధ్యత గల వ్యక్తులను ఏర్పాటు చేయడం వారి బాధ్యతగా గుర్తించాలని తెలిపారు. ఈ మధ్యకాలంలో విక్రయ దుకాణాల వద్ద జరిగిన రెండు హత్య సంఘటనలను నిర్వాహకుల లోపం కూడా కారణమని చెప్పారు. మద్యం విక్రయ కేంద్రాల వద్ద మద్యం విక్రయ కేంద్రాలు వివిధ విద్యాసంస్థలు, ప్రార్ధన మందిరాలకు, ఆస్పత్రులకు 100 మీటర్ల దూరంలో ఉండాలని, మద్యం రిటైల్ దుకాణాలు ఉదయం 10 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే తెరిచి ఉంచాలని, బార్లు అండ్ రెస్టారెంట్లు ఉదయం 10 గంటల నుండి అర్ధరాత్రి 12 గంటల వరకే తెరిచి ఉండాలని, పర్మిట్ రూములు 20 నుండి 100 చదరపు మీటర్లు మించి ఉండరాదని, పర్మిట్ రూములలో కుర్చీలు, టేబుల్లు ఏర్పాటు చేయకూడదని, పర్మిట్ రూముల నందు నీటి సౌకర్యము, వాష్ రూములు అందుబాటులో ఉంచాలని, ఎటువంటి తిను పదార్ధాలు విక్రయించకూడదని యాజమనులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీలు నరేందర్, జీవన్‌రెడ్డి, శ్రీనివాస్, ఎండీ.సర్వర్, మాధవి, ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరిటెండెంట్ తాతాజీ, ఎస్బిఐ ఓ.వెంకటేష్ పలువురు పోలీస్, ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.

# అడిషనల్ కలెక్టర్‌తో సమావేశం



**గోదావరిఖని/యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) జివి.శ్యాంప్రసాద్ లాల్ సింగరేణి, ప్రభుత్వ అధికారులతో బుధవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా భూసేకరణ, ఆర్‌అండ్ఆర్ ప్యాకేజీ తదితర విషయాలపై ఈ సమీక్షలో మాట్లాడారు. అనంతరం నూతన ఆర్జీ 2 జిఎంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎల్వి.సూర్య నారాయణ ఆయనను పరిచయం చేసుకొని పూలమొక్క అందజేశారు. సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ సర్వే ల్యాండ్ అండ్ రికార్డ్స్ పెద్దపల్లి ఎం.శ్రీనివాస్, పెద్దపల్లి ఆర్డీఓ మధుమోహన్, ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్, ఆర్జీ 2 జిఎం ఎల్వి.సూర్యనారాయణ, ఆర్జీ 3 జిఎం సుధాకర్ రావు పాల్గొన్నారు. వారి వెంట సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, డిప్యూటీ మేనేజర్ ఎస్టేట్స్ సురేష్‌బాబు, ఆర్జీ 1, 3 ఏరియాల ఎస్టేట్స్ అధికారులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులుగా చంద్రమౌళి, నారాయణదాస్ అశోక్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షులుగా చింతకింది చంద్ర మొగిలి, ప్రధాన కార్యదర్శిగా నారాయణదాస్ అశోక్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం పట్టణంలోని సిరి పంక్షన్ హాల్‌లో పెద్దపల్లి ప్రెస్‌క్లబ్ ఎన్నికలు నిర్వహించగా, ఎన్నికల అధికారిగా బుర్ర సంపత్ కుమార్, ఎన్నికల పరిశీలకులుగా అంకరి ప్రకాష్, గుడ్ల శ్రీనివాస్‌లు పర్యవేక్షించారు. కోశాధికారిగా బెజ్జంకినరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పులిపాక రామక్రిష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రమొగిలి, నారాయణదాస్ అశోక్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రెస్‌క్లబ్ సభ్యుల సహకారంతో జర్నలిస్టుల సంక్షేమం, సంఘం బలోపేతానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తమ ఎన్నికకు సహకరించిన జర్నలిస్టులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



## పకడ్బందీగా దరఖాస్తు నమోదు చేసేలా
# ధరణి సహాయ కేంద్రం తోడ్పాటు

మొదటి పేజి తురువాయి..



సర్వే నెంబర్ 257లో పట్టా పాసు పుస్తకంలో తాతగారి పేరుపై ఉన్న భూమి, ధరణిలో నమోదు కాలేదని తెలపగా, పట్టా పాసు పుస్తకం, లింక్ డాక్యుమెంట్లతో పేరు మార్పు కింద దరఖాస్తు చేసుకోవాలని, సంబంధిత డాక్యుమెంట్లు పరిశీలించి సమస్య వెంటనే పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రతీ ఒక్కరి సమస్య పరిష్కారం దిశగా అధికారులు విధులు నిర్వహించాలనికలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# విద్యా పెంపు ఉన్నతి కార్యక్రమం అమలు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- 6 నుంచి 9వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక కార్యక్రమం
- ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 16 వరకు ఉపాధ్యాయులకు శిక్షణ



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులో అభ్యాసన ఫలితాలు పెంపొందించి విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం ఉన్నతి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం సుల్తానాబాద్ మండలం గర్రెపల్లిలో ఉన్నతిపై ప్రధాన ఉపాధ్యాయులకు నిర్వహించిన శిక్షణ ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థుల్లో అభ్యాసన ఫలితాలు పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, 6 నుంచి 9వ తరగతి విద్యార్థుల కోసం దీనిని రూపొందించారని అన్నారు. జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కెజిబివి, మోడల్ స్కూల్ పాఠశాలల్లో ఉన్నతి కార్యక్రమంలు అమలు చేయడం జరుగుతుందని, దీని కోసం ముందస్తుగా ప్రధానోపాధ్యాయులకు ఆగస్టు 21 నుంచి 23 వరకు గర్రెపల్లి మోడల్ స్కూల్‌లో శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు. ఉన్నతి కార్యక్రమం ఆవశ్యకత, లక్ష్యాలు, విధివిధానాలు, వాచకాలు, బోధనా ప్రణాళికలు వంటి అంశాలపై అవగాహన కోసం ఉపాధ్యాయులకు సైతం ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 16 వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పాఠశాలలోని ప్రతీ ఒక్క విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ శహించి వారి అభ్యాసన పరిజ్ఞానం పెంచాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలు మెరుగు పరిచేందుకు తొలిమెట్ట కార్యక్రమం లాగాప ఉన్నత పాఠశాలలో కూడా విద్యార్థుల పరిస్థితి అంచనా వేస్తూ నిరంతరం పర్యవేక్షించి ఉన్నతి కార్యక్రమాన్ని అమలు చేసి మంచి ఫలితాలు సాధించాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి, ఉన్నతి మానిటరింగ్ అధికారి షేక్, ప్రధానోపాధ్యాయులు తదితరులున్నారు.

# చరిత్ర సృష్టించిన ఇస్రో శాస్త్రవేత్తలు

- జెఎన్‌టియు హెచ్ జెఎసి కన్వీనర్ స్వామివివేక్ పటేల్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** భారత కీర్తి పతాకాన్ని చంద్రుని వరకు తీసుకెళ్లిన ఇస్రో శాస్త్రవేత్తల మేధస్సుకు ప్రపంచం జేజేలు పలుకుతోందని జెఎన్‌టియు హెచ్ జెఎసి కన్వీనర్, జాతీయ బిసి సంఘం జాతీయ నాయకులు, మున్నూరు కాపు యూత్ రాష్ట్ర కన్వీనర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ ఆనందం వ్యక్తం చేశారు. చంద్రయాన్ 3 ప్రయోగం విజయవంతం కావడం పట్ల బుధవారం వివేక్ మాట్లాడుతూ ఇస్రో చైర్మన్, శాస్త్రవేత్తలు, ఇతర సాంకేతిక సిబ్బంది పని చేసిన కృషిని అభినందించారు. చంద్రయాన్ 3 విజయవంతం కావడం ద్వారా భారత అంతరిక్ష పరిశోధన రంగం కీలక మైలురాయిని దాటిందని, అంతరిక్ష శాస్త్ర సాంకేతికతలో దేశ పురోగతికి ఉపయోగపడుతుందని వివేక్ పటేల్ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆయన భారత దేశ ప్రజందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాష్ట్రంలో మళ్ళీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే

**- ఎమ్మెల్యే అభ్యర్థిని నేనే - ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

ఓదెల, ప్రభాత వార్త:



రాష్ట్రంలో మళ్ళీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తెలిపారు. ఓదెల మండలంలోని మారుతి ఫంక్షన్ హాల్ లో బిఆర్ఎస్ పార్టీ మండల కమిటి ఆధ్వర్యంలో బూత్ కమిటీల నిర్వహణపై నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హాజరయ్యారు. ఓదెల గ్రామంలో పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడంతో మొదటిసారి ఓదెల గ్రామానికి రావడంతో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, మాజీ ఎంపిటిసి బోడకుంట చిన్నస్వామి, ఉప సర్పంచ్ తీర్థాల కుమార్, పార్టీ శ్రేణులు వారికి ఘనంగా స్వాగతం పలికి గజమాల వేసి వారికి శాలువాలు కప్పి సత్కరించి ర్యాలీగా వెళ్ళి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం మారుతి ఫంక్షన్ హాల్ లో జరిగే సమావేశానికి హాజరై ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామాలలో బూతుల వారీగా కమిటీలను నియమించారని బూత్ కమిటీల పనితీరు పకడ్బందీగా నిర్వహించాలని మూడు నెలల్లో ఎలక్షన్స్ జరుగుతాయని గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, వార్డు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎలక్షన్ లో పనిచేసి పార్టీ గెలుపు కొరకు కృషి చేయాలని అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎం కేసీఆర్ అనేక పథకాలు ప్రవేశపెట్టి వాటిని అమలు చేసిన ఘనత కేసీఆర్ కే దక్కిందని, రైతులకు 24 గంటల కరెంటు, రైతు భీమా, రైతు బంధు మొదలగు పథకాలతో పాటు ఒక లక్ష వరకు రైతు రుణమాఫీ, రెండువేల పింఛన్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ గ్రామాలలో వాడవాడలా సిసి రోడ్లతో పాటు అనేక అభివృద్ధి పనులు చేసి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడమే కాకుండా మిషన్ భగీరథ పథకాలు ప్రవేశపెట్టి త్రాగునీరు, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి రైతులకు సాగునీరు అందిస్తున్న ఘనత కేసీఆర్ ప్రభుత్వానికి దక్కిందని, రాష్ట్రంలో మూడవసారి వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని, దీనిని ప్రతి నాయకులు, కార్యకర్తలు గమనించాలని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని నేనేనని, నా గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కునారపు రేణుకాదేవి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పెద్దపల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ ఐరెడ్డి వెంకట రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కావేటి రాజు యాదవ్, మండల నాయకులు బోడకుంట చిన్నస్వామి, పులుగు తిరుపతి రెడ్డి, ఆరెల్లి మొండయ్య, గుండేటి మధు యాదవ్, ఐరెడ్డి కిషన్ రెడ్డి, నోముల ఇంద్రారెడ్డి, జీల తిరుపతి, కర్క మల్లారెడ్డి, పత్తి సమ్మి రెడ్డి, అంబాల శ్రీనివాస్, తెలుసూరి కొమురయ్య, కోట దామోదర్ రెడ్డి, పల్లె ఓదెలు, తిప్పారపు చిరంజీవి, గోవిందుల ఎల్లస్వామి, డాక్టర్ సతీష్, పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, రెడ్డి శ్రీనివాస్, మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, మహిళా సంఘం అధ్యక్షురాలు గుర్రం పద్మ, తీర్థాల కుమార్, పోలోజు రమేష్, బుద్దె పోశెట్టి, ఒజ్జ శ్రీనివాస్, బోడకుంట నరేష్, వంగ రాయమల్లు, చింతం మొగిళి, వెయ్యిగండ్ల తిరుపతి, చింతం వెంకటస్వామి, బుద్దె కుమార్, ఎండి. సర్వర్, బోడకుంట మహేందర్, రాచర్ల రాజేశం, రాచర్ల కుమార్, నూతి శంకర్, కొండ్ర లక్ష్మణ్, రేగుల సదానందం, కొండ్ర ఓదెలు, రేగుల కనకయ్య, సూత్రాల శ్రావణ్, మార్కా రవి, మార్క రమేష్, రాజేశంతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షం

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉంటున్నారని కాల్వశ్రీరాంపూర్ ఎంపిపి నూనెటి సంపత్‌యాదవ్ అన్నారు. బుధవారం కాల్వశ్రీరాంపూర్ మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిపి నూనెటి సంపత్ యాదవ్ అన్నారు.బుధవారం కాల్వశ్రీరాంపూర్ మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిపి నూనెటి అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు అనేక సంక్షేమ పథకాలతో లబ్ధి చేకూరుతుందన్నారు. రైతుబంధు, రైతుబీమా, ఆసరా పింఛన్,కళ్యాణ లక్ష్మీ,ఉచిత విద్యుత్, రుణమాఫీ,కేసీఆర్ కిట్టు,సాగునీటి ప్రజెక్టుల నిర్మాణం,గ్రామాల అంతర్గత రోడ్ల నిర్మాణం ,తదితర అనేక సంక్షేమ పథకాలకు లక్షలాది రూపాయల నిధుల బడ్జెట్‌ను కేటాయించి సంక్షేమములో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిలో ఉందన్నారు. సర్వసభ్య సమావేశంలో మీర్జంపేట్ ఎంపిటిసి గూడెపు జనార్ధన్ రెడ్డి తన వ్యక్తిగత రాజకీయ లబ్ది కోసమే తప్పుడు ఆరోపణలు చేశారన్నారు. సభ్యులను అవమానపరిచినట్లు సమావేశం మందిరంలో నేలపై బైటాయించి అధికారుల ద్వారా తెలుసుకోవలసిన బడ్జెట్ లెక్కలను సమావేశంలో చెప్పాలని మొండికేయడం ఆయన అవివేకానికి నిదర్శనం అన్నారు. స్వార్థ ప్రయోజనం కోసం సమావేశంలో నిధులు దుర్వినియోగం అయ్యాయని నిరాధా రమైన ఆరోపణలు చేయడం సభలో అలా ప్రవర్తించడం సబబు కాదని ఆయన విజ్ఞతకే వదిలేసినట్లు ఎంపిపి పేర్కొన్నారు. అధికారులు సభ్యులకు సమాధానం చెప్పే జవాబిదారిగా సిద్ధంగా ఉండాలని ఎంపిటిసి లేవనెత్తిన అంశాలపై సమాధానం చెప్పకుండా ఉండడం పట్ల అధికారులపై ఎంపిపి సమావేశంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు సమయపాలన పాటించి సమావేశానికి రావాలని,రాని వారిపై చర్యలు తీసుకోవాలని ఎంపిపిని కోరారు. మండలంలోని పలు సమస్యలపై అధికారులు లేవనెత్తిన అంశాలకు సమాధానం చెప్పడం లేదని సభ సజావుగా సాగడం లేదని కొద్ది మంది సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో తహసీల్దార్ జాహిద్ పాషా,ఎంపిఓ గోవర్ధన్,డాక్టర్ మహేందర్,పశు వైద్యులు సురేష్,ఏపీవో మంజుల,ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్,ఎక్సైజ్ ఎస్సై శిరీశారెడ్డి,ఏఈలు జగదీష్, శ్రీనివాస్, ప్రవళిక, ఏఈవోలు రమేష్,రాజు,సీసీ శారధ, ఆయా గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రిలో ఆరోగ్యశ్రీ నిధుల మళ్ళింపుపై సమగ్ర విచారణ జరపాలి

**-బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొనికెల నవీన్**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లి ప్రభుత్వాసుపత్రిలో ఆరోగ్యశ్రీ నిధులను దారి మళ్ళించి పబ్బం గడుపుతున్న ఆధికారులపై సమగ్ర విచారణ జరిపించాలని బిజెవైఎం రాష్ట్ర కార వ్యవర్గ సభ్యుడు దొనికెల నవీన్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్, కొందరు సీనియర్ వైద్యులు రూ.9,82,250 నిధుల కుంభకోణానికి పాల్పడి నిరుపేద రోగులకు అందవలసిన డబ్బులను స్వాహ చేస్తున్నారాని అసుపత్రి అభివృద్ధి కోసం 40శాతాన్ని ఖర్చు చేయాల్సి ఉండగా 1000 మించినట్లయితే కొటేషన్లు తీసుకోని కేటాయించాల్సి ఉండగా అధికారులు మాత్రం ఇందుకు భిన్నంగా వ్యహరిస్తూ ఇష్టారీతిలో వ్యవహరించడం సిగ్గుచేటని తెలిపారు. తక్షణమే అధికారులపై సమగ్ర విచారణ చేపట్టిచర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. అలాగే ప్రభుత్వాసుపత్రిలో సూపరిండెంట్, వైద్యుల వ్యవహారం ఎప్పుడూ వివాదస్పదంగా మారుతున్న పై అధికారులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం, బిజెపి నాయకులు కొయ్యల లక్ష్మణ్, బొడ్ల గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# బెహరెయిన్‌లో గుండెపోటుతో వెంపేట వాసి మృతి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి మండలంలోని వెంపేట గ్రామానికి చెందిన ఒంటేరి రాంచందర్‌రెడ్డి(60) గల్ఫ్ దేశమైన బెహరెయిన్‌లో గుండెపోటుతో మంగళవారం మృతి చెందగా... బుధవారం కుటుంబ సభు ్యలకు సమాచారం అందించారు. కాగా మృతుడు రాంచందర్ గత 10నెలల క్రితం ప్రైవేట్ వీసాపై బెహరెయిన్ దేశం వెళ్ళి పని చేసుకుంటుండగా... గుండె పోటుతో మృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. మృతునికి భార్య లలిత, ఇద్దరు కూతుళ్ళు ఉన్నారు. కాగా మృతదేహం తొందరగా స్వగ్రామానికి వచ్చేలా చర్యలు తీసుకోవాలని మెట్‌పల్లి బ్లాక్ కాం గ్రెస్ అధ్యక్షుడు మహేంధర్‌రెడ్డి ప్రభుత్వాని ్న కోరారు.

# ఓసిపి 5ని సందర్శించిన జిఎం

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె ఓసిపి 5ని జిఎం చింతల శ్రీనివాస్ బుధవారం సందర్శించి, అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. ప్రాజెక్ట్ కోల్ బెంచ్ పని స్థలాలను పరిశీలించారు. తదనంతరం అండర్ గ్రౌండ్ గ్యాలరీలలో పని స్థలాల్లో జరుగుతున్న పనిని పరిశీలించి, భవిష్యత్‌లో చేపట్టాల్సి న ప్రణాళికల గురించి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఉత్పత్తి, ఉత్పాదకతకు, రవాణాకు సంబంధించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశాలకు కోల్‌బెంచ్‌లు, ఫైర్ ఫైటింగ్ విధానం గురించి చర్చించారు. రక్షణ చర్యలు పాటిస్తూ పనులను చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి చంద్రశేఖర్, మెనేజర్ అనిల్ గబాలే, సేఫ్టీ అధికారి పొనగోటి శ్రీనివాస్ తదితరులున్నారు.

# ఓటర్ నమోదును పకడ్బందీగా నిర్వహించాలి

**-సిరిసిల్ల ఆర్డీవో అనంద్‌కుమార్**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ఓటర్ నమోదును పకడ్బందీగా నిర్వహించాలని సిరిసిల్ల ఆర్డీవో అనంద్‌కుమార్ ఆదేశించారు. బుధవారం గంభీరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి బీఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితా సవరణ, బీఎల్‌ఓల విధులు, బాధ్యతలపై క్లుప్తంగా వివరించారు. అర్హులైన వారి నుండి 19-9-23లోపు అర్హులైన వారి నుండి దరఖాస్తు తీసుకోవాలని కోరారు. ఫాం 6,7,8 దరఖాస్తు ద్వారా ఓటర్ నమోదు చేయాలన్నారు. వేరే చోట చదువుకుంటున్న వారి వివరాలు తెలుసుకుని వారికి ఓటు హక్కు ఉందో, లేదో పరిశీలించి లేకపోతే నమోదు వివరించారు. అర్హులెన ప్రతీ ఒక్కరి వివరాలు ఓటర్ జాబితాలో నమోదు చేయాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ భూపతి, ఎంపీడీవో శ్రీనివాస్, ఆర్ఐ శ్రావణ్, సీనియర్ అసిస్టేంట్ సుమలతో పాటు పలువురు బిఎల్‌ఓలు పాల్గొన్నారు.

# ప్రజల వెంటే ఉంటా.. ప్రజలతో నడుస్తా

**బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్‌కుమార్**

కోరుట్ల, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి కేసీఆర్ కోరుట్ల నియోజకవర్గ అభ్యర్థిగా తనను ప్రకటించడం ఆనందంగా ఉందని, తాను ప్రజల వెంటే ఉంటానని.. ప్రజలతోనే కలిసి నడుస్తానని కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల సంజయ్‌కుమార్ అన్నారు. బీఆర్ఎస్ ప్రకటించిన అనంతరం కోరుట్లకు రాగా నియోజకవర్గంలోని గండీ హన్మాన్ టెంపుల్ వద్ద నుండి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ర్యాలీ మధ్య మెట్‌పల్లి పట్టణం నుండి కోరుట్ల మీదుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అక్కడి నుండి శ్రీసాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అర్చకుల ఆశీర్వాదంతో స్థానిక కావేరి గార్డెన్‌లో సభకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి ఎమె ్మల్యే విద్యాసాగర్‌రావు తన ధైర్యమని, తన అడుగు జాడల్లో నడుస్తూ ప్రజలకు నిరంతరం సేవలందిస్తానన్నారు. ప్రజలే తనకు మొదటి, కేసీఆర్ రెండవ, తన తండ్రి ఎమె ్మల్యే సాగర్‌రావులు 3వ బాస్‌లన్నారు. తాను ఎంతో విలాసవంతమైన జీవితం గడిపానని, అందులో దొరకని సంతృప్తి ప్రజా సేవలోనే ఉందని గుర్తించి రాజకీయాల్లోకి వచ్చానన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, కేసీఆర్‌ను మించిన మొగోడు తెలంగాణలో ఏ పార్టీలోనా ఉన్నారని ప్రశ్నించారు. తలసరి ఆదాయం కలిగిన రాష్ట్రం తెలంగాణయని, వరి, ఐటీ, పెన్షన్‌లు వంటి మరెన్నో పథకాలు దేశంలో ఎక్కడా లేదన్నారు. కరోనా సమయంలో విపక్ష పార్టీల నాయకులు చెద్దర్లు కమ్ముకొని నిద్రపోయారని, తామే ఇంటిఇంటికి వెళ్లి ప్రజలకు ధైర్యం కల్పిస్తూ వారికి కావాల్సిన ఏర్పాట్లు చేశామన్నారు. కరోన సమయంలో నియోజకవర్గం వైపు చూడని నాయకులు ఎన్నికల సమయంలో తాము ఇది చేస్తామని, అది చేస్తామని ఎన్నో వాగ్ధానాలు చేస్తూ ఎన్నికల్లో గెలిచేందుకు ప్రయత్నిస్తున్నారని, ప్రజల నుండి వారికి తిరుగుబాటు తప్పదన్నారు. తెలంగాణలో ఎక్కడా లేని విధంగా ఐటి కంపెనీలు వస్తు తెలంగాణ యువతకు ఉపాధి కలుగుతుందని, కోరుట్లలో సెప్టెంబర్ 5న ఐటి కంపెనీ ప్రారంభిసు న్నామన్నారు. తన తండ్రి నడిచిన బాటలోనే నడుస్తానన్నారు. ప్రజలు తన వెంట నిలిచి ఈ ఎన్నికల్లో భారీ మెజార్జీలతో విజయాన్ని అందించాలని, తెలంగాణ రాష్ట్రంలోనే కోరుట్ల నియోజకవర్గాన్ని నెంబర్–1 నియోజకవర్గంగా నిలుపుతానన్నారు.

**నా కొడుకు ఆశీర్వదించండి.: ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు**

తన అనారోగ్య సమస్యల కారణంతో ఎమె ్మల్యే టికెట్టును తన తనయుడు కల్వకుంట్ల సంజయ్‌కుమార్ కేటాయించాలని ముఖ్యమంత్రిని కోరగా తన కోరిక మేరకు తన తనయునికి టికెట్టు కేటాయించిన ముఖ్యమంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారని కోరుట్ల ఎమె ్మల్యే విద్యాసాగర్‌రావు అన్నారు. స్థానిక కావేరి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ అసెంబ్లీ ఎన్నికల్లో తన తనయున్ని ప్రజలంతా ఆశీర్వదించాలన్నారు. ప్రజల ప్రేమ, ఆప్యాయతతో రాజకీయాల్లోకి వచ్చానని, తనపై చూపి మాదిరిగానే తన తనయునిపై సైతం నియోజకవర్గ ప్రజలు ప్రేమ చూపాలన్నారు. తన 15ఏళ్ల ప్రజా జీవితంలో కోరుట్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గెలువబోయే మొదటి సీటు కోరుట్లదేనన్నారు. ప్రజలకు అందాల్సిన అన్ని సంక్షేమ పథకాలను అందజేస్తానన్నారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, ఎంపీపీ తోట నారాయణ, జడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, బీఆర్ఎస్ పట్టణ, మండలాధ్యక్షులు అన్నం అనీల్, దారిశెట్టి రాజేష్‌లతో పాటూ ఆయా మండలాల జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల వార్త

## చంద్రయాన్ ప్రయోగం విజయవంతం కావాలంటూ పూజలు

కోరుట్ల, ప్రభాతవార్త



ఇస్రో ప్రయోగించిన చంద్రయాన్ –3 విజయవంతం కావాలని కోరుతూ స్థానిక నగరేశ్వర స్వామి ఆలయంలో హిందూ ఐక్యవేదిక వేదిక ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఇందూరి సత్యం మాట్లాడుతూ ప్రపంచ దేశాలు అన్ని భారతదేశం వైపు చూస్తున్నాయని, ప్రధాని నరేంద్ర మోదీ ఆలోచన విధానం, మన దేశ ఇస్రో శాస్త్రవేత్తలు కృషి ఫలితంగానే చంద్రయాన్–3 ప్రయోగించబడిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు దివాకర్‌శర్మ, బెజ్జారపు చందు, ఆశ్వీరాద్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గణేశ నవదుర్గా మండలి నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పట్టణంలోని గణేశ నవదుర్గా మండలి నూతన కమిటీ ప్రమాణ స్వీకారం ఎన్నికల అధికారి వేముల రాజేశం ఆధ్వర్యంలో జరిగింది. కమిటీ అధ్యక్షునిగా కటుకం గణేష్, ఉపాధ్యక్షునిగా తాటిపాముల రమేష్, ప్రధాన కార్యదర్శి గజ్జెల్ల శంకర్, సహాయ కార్యదర్శిగా పోతని రాజేశం, కోశధికారిగా అడువాల ప్రభాకర్, కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు కటుకం గణేష్ మాట్లాడుతూ మండలి అభివృద్ధి, త్రిశక్తి మాత ఆలయ అభివృద్ధికి, ఆలయ నిర్మాణానికి అందరి సహకారాలతో నావంతు బాధ్యతగా కృషి చేస్తానన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని గౌరవాధ్యక్షుడు కట్ట నారాయణ సన్మానించి, స్వీట్లు తినిపించారు.

## పద్మశాలీ శంఖారావం సభ విజయవంతం చేయాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



అఖిల భారత పద్మశాలీ సంఘం అనుబంధం తెలంగాణ ప్రాంత పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 3న హైద్రాబాద్‌లోని నిర్వహించే పద్మశాలీ శంఖరావం సభ విజయవంతం చేయాలని తెలంగాణ ప్రాంత పద్మశాలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి జక్కుల జగదీశ్వర్, జిల్లా కన్వీనర్ చిలువేరి రామకృష్ణలు అన్నారు. స్థానిక పద్మశాలీ భవన్‌లో వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలీ సమాజం, సంక్షేమం, అభివృద్ధి, రాజ్యాధికార వాట సాధన లక్ష్యంగా నిర్వహిస్తున్న పద్మశాలీ శంఖరావం సభకు పద్మశాలీలు కుటుంబ సమేతంగా రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాద్, అశోక్, గంగాధర్, రాము, రమణ, లక్ష్మిపతి, ప్రశాంత్, నారాయణ, శంకర్, రాజు, వినయ్, మహేష్, గణేష్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీత్రికూటేశ్వర ఆలయంలో ధర్మశాల బిల్డింగ్ కొరకు భూమిపూజ

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని కలిగోట శ్రీత్రికూటేశ్వర ఆలయంలో యూఏఈ ఆధ్వర్యంలో నూతన ధర్మశాల బిల్డింగ్ కట్టడం కొరకు భూమి పూజ చేశారు. రూ. 5నుండి 7లక్షల వరకు ఖర్చులతో యూఏఈ సంఘం సహకారంతో నిర్మిస్తున్నట్లు సర్పంచ్ దారావత్ సరోజసీతారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గంగం దేవేంద్ర, గంగారెడ్డి, పెద్దమనుషులు గంగినవేని రాజమల్లయ్య, పుంద్ర శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మీనర్సయ్య, మార్కం రాజేశం, బొమ్మ రాజేశం, రవీందర్‌గౌడ్, మహేష్, సొక్కారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రయన్ విజయంపై సంబరాలు

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మం డల వ్యాప్తంగా చంద్రయాన్ 3 విజయోత్సవ సం బరాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా లాల పల్లి గ్రామంలో బిజెపి నాయకులు చంద్రయూన్ 3 విజయం పట్ల టపాసులు పేల్చి మిఠాయిలు పంచారు. దీనిని విజయవంతం చేసిన శాస్త్రవేత్తలకు కృతజ్ఞతలు తెలుపుతూ రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో బద్దం మల్లారెడ్డి, గంగయ్య, కిసన్‌రెడ్డి, ఎల్లారెడ్డి, సతీష్‌రెడ్డి, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన పలువురు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామ పంచాయతీ పరిధి ఉషన్నపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ బిజెపి పార్టీకి చెందిన పలువురు యువకులు గులాబీ గూటిలో చేరారు. వీరిలో అనుముల వెంకటసాయి, మేడిద మహేందర్, జీడీ నరేష్, శివకృష్ణ, సలాం, రాజ్‌కుమార్, సందీప్, వంశీ, రాజయ్య, సుదర్శన్, శ్రీకాంత్, తిరుపతి, శ్రీనివాస్, సుమన్, అజయ్, సంపత్, శ్రీకాంత్, రమణ, సంపత్, ముస్కు తిరుపతి, నర్సయ్య, కొమురయ్య, కుమార్, మోహన్, రాజయ్య, కుమార్, శంకర్‌లకు పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి కండువా కప్పి భారత రాష్ట్ర సమితి లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి కేసీఆర్ చేసిన సేవలు దేశానికి ఆదర్శమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నూనెటి సంపత్, జడ్పిటిసి వంగళ తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గొడుగు రాజకొమురయ్య, పెద్దపల్లి మార్కెట్ చైర్మెన్ జడల సురేందర్, సర్పంచ్ కొంకటి మల్లారెడ్డి, ఎంపిటిసి కదురు మానస సతీష్, గ్రామశాఖ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు ముస్కు తిరుపతి, మాజీ డైరెక్టర్ ముస్కు కొండాల్ రెడ్డి, ఎండి హుస్సేన్, అనుముల చంద్రయ్య, అశోక్, తదితరులున్నారు.

## నూకపల్లి మోడల్ స్కూల్ లో బోధనకు దరఖాస్తుల ఆహ్వానం

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం నూకపల్లి మోడల్ స్కూల్ లో ఇంగ్లీష్ పిజిటి గంటల లెక్కన బోధించుటకు గాను అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సరిత దేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ ఇంగ్లీష్, బిఈడి అర్హత ఉన్నవారు ఈనెల 26న పాఠశాలలో ఉదయం 10 గంటలకు జరిగే డెమో, ఇంటర్వ్యూ కు హాజరుకావాల్సి ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు. పై అర్హత కలిగిన అభ్యర్థులు పూర్తి వివరాలకు పాఠశాల నందు సంప్రదించాలని కోరారు.

# చంద్రయాన్-3 రాకెట్ విజయవంతం పట్ల టపాసులు కాల్చి సంబరాలు

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**

భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో స్థానిక తహశీల్ చౌరస్తా వద్ద చంద్రయాన్-3 రాకెట్ విజయవంతం పట్ల ఇస్రో టపాసులు కాల్చి స్వీట్లు పంచి ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చంద్రయాన్-3 రాకెట్ ప్రయోగానికి అండగా నిలిచినందుకు ప్రధానమంత్రి నరేంద్రమోడీకి దన్యవాదాలు తెలిపారు. నాలుగేళ్ల కిందట చేపట్టిన చంద్రయాన్-2 వైఫల్యం కాగా, సరికొత్త చరిత్ర సృష్టించేందుకు ఇస్రో సమాయత్తమైంది. చంద్రయన్-2 ఆఖరీ క్షణాల్లో ఎదురైన అనూహ్య సవాళ్లను అధిగమిస్తూ చంద్రుడిపై ప్రయోగాల్లో ప్రపంచానికి ఇప్పటిదాకా అందని అరుదైన ఘనతను అందుకునే దిశగా కీలక ముందడుగు వేసిందన్నారు. అంతరిక్ష పరిశోధనల పట్ల అవగాహన పెంపొందిస్తే భారత్ భవిష్యత్తుకు మార్గదర్శనం చేసినట్లు అవుతుందని వెల్లడించారు. శాస్త్రవేత్తల సంకేతిక పరిజ్ఞానంలో ప్రపంచానికి భారత్ దిక్సూచిలా మారుతుందని అన్నారు. దేశ అభివృద్ధిలో సాంకేతికతే అగ్రస్థానంలో నిలుస్తుంది అన్నారు. చంద్రయాన్-3 విజయవంతం చేసిన ఇస్రో శాస్త్రవేత్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాక్షులు మాజీ కౌన్సిలర్ ఎసిఎస్ రాజు, మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాథం, జిల్లా కార్యదర్శి గంగాధర్, జిల్లా ఉపా ధ్యాక్షులు వేముల పోచమల్లు, సిరిపురం గంగారాం, జనార్ధన్‌రెడ్డి, బండి సత్యనారాయణ, గాదసు భూమయ్య, బశెట్టి దుబ్బరాజం, నరేందుల శ్రీనివాస్, బొండుకూరి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్, బడే శంకర్, మదిశెట్టి మల్లేషం, లక్ష్మారెడ్డి, శీలా గంగారాం, వేముల దేవరాజం, కొత్తకొండ బలాన్న, బోగ దేవన్న, గాధాసు భూమన్న, వేముల దేవరాజం, తునికి అంజన్న, రాపర్తి రవి, వడ్ల రాజేంధర్, మహేష్ సంపత్‌రావు, ప్రసాద్ రావు, మహేష్, గట్ల రాధకిషన్, రాగిల్ల నారాయణ, శ్రీనివాస్, గట్ల శ్రీను, కొప్పు శ్రీనివాస్, శ్రీరాములు, గణపతి నరేంధర్, గజోజు సంతోష్, బిట్టుపాల్గొన్నారు.

# పేద ఆర్యవైశ్యులకు లక్ష పథకం అమలు చేయాలి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

ఆర్యవైశ్యుల్లోని నిరుపేదలకు లక్ష రూపాయల



ఆర్థిక పథకాన్ని అమలు చేస్తామని 2018 ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి నేటికి అమలుకు నోచుకోలేదని, 2 వేల కోట్లతో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆర్యవైశ్య హక్కుల సమితి నేతలు డిమాండ్ చేశారు. బుధవారం జగిత్యాల పట్టణంలోని వర్తక సంఘం భవనంలో మహంకాళీ రాజన్న జిల్లా ఆర్యవైశ్య హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ఆధ్వర్యంలో మాజీ కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కమటాల శ్రీనివాస్ తదితరులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మహంకాళి రాజన్న మాట్లాడుతూ మాకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని బీద ఆర్యవైశ్యులకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, 2018లో సిఎం కెసిఆర్ తెరాసా మేనిఫెస్టోలో పెట్టి ఇంత వరకు అమలు చేయలేదని వెంటనే అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి 2000 కోట్లతో చట్టబద్దంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం 10 ఏండ్ల పాలనలో ఆర్యవైశ్యులకు చేసింది ఏమి లేదని, 6 శాతం జనాభా కలిగిన మాకు బిఆర్ఎస్ పార్టీ ఒకే సీటు కేటాయించి 1.50 శాతం జనాభా ఉన్న వెలమలకు 11 సీట్లు కేటాయించడం వైశ్యుల పైన చిన్నచూపుకు నిదర్శనం అన్నారు. నిజామాబాద్ వైశ్య సమాజం గెలిపించు కొందామని అవసరమైతే పార్టీలకు అతీతంగా గెలిపించుకుందామని రాజన్న చెప్పారు. కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని పేద ఆర్య వైశ్యులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్‌చేస్తూ ఒక రోజు మహంకాళి రాజన్నతో పాటు కమటాల శ్రీనివాస్, జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలు జక్కు పద్మతో పాటు మరో 20 మంది స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట ఒక రోజు నిరాహక దీక్ష చేయడం జరిగింది. తదుపరి జిల్లాలోని 18 మండలాల్లో ఎమ్మార్వోలకు మెమోరాండాలు ఇవ్వడం, సెప్టెంబర్ 3వ తేది లోపు సిఎం కెసిఆర్‌కు లేదా చీఫ్ సెక్రెటరీకి, కాంగ్రెస్ చీఫ్ రేవంత్‌రెడ్డి, బిజెపి ఛీప్ కిషన్‌రెడ్డి, టిడిపి అధ్యక్షుడు జ్ఞానేశ్వర్‌లకు వినతిపత్రాలు అందజేసి తదుపరి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుంటామని అన్నారు. సిఎం కెసిఆర్ ఎన్నికల లోపు కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోతే మా ఆర్యవైశ్య సపోర్ట్ మీ పార్టీకి ఉండే అవకాశం లేదన్నారు. ఈ సమావేశంలో కమటాల శ్రీనివాస్, కట్కూరి చంద్రమౌళి, గుండా నాగరాజు, జిల్లా ప్రకాష్, చింత శివకుమార్, బోనగిరి జగన్, బొళ్ళం పాపన్న, నూనె కుమార్, బి.రమేష్, యాంసాని హన్మండ్లు, ఎలగందుల కైలాసం, పల్లేర్ల వీరేశం, రెనుకుంట రాజేశం, ఎ.రమేష్, బొడ్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## వయోధికులకు పోలీస్ రక్షణకు ఆదేశాలు

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**



రాష్ట్ర వ్యాప్తంగా వయోవృద్దులపై వేధింపులు, దాడులు జరుగుతున్న నేపథ్యంలో వయోధికుల ప్రాణాలకు, ఆస్తులకు సంపూర్ణ రక్షణ కల్పించుటకు సర్క్యులర్ నెంబర్ 590 ద్వారా డిజిపి పోలీస్ అధికారులను ఆదేశాలు జాంరీ చేశారని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ తెలిపారు. తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహరావు ఆధ్వర్యంలో హోంశాఖ మంత్రి మహమూద్ అలీని, డిజిపి, అడిషనల్ డిజిపిలను మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్‌రెడ్డితో కలిసి వినతులు సమర్పించిన మేరకు డిజిపి సీనియర్ సిటిజన్స్ ప్రాణాలకు, ఆస్తులకు సంపూర్ణ రక్షణ కల్పించాలని ఆదేశాలు జారీ చేయడం పట్ల జగిత్యాల జిల్లా తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపింది.

## అధ్యాపకుడికి ఘనంగా వీడ్కోలు

**కొడిమ్యాల,ప్రభాతవార్త :**



కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేసి బదిలీపై వెళ్లడంతో బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళుతున్న అద్యాపకుడు ప్రభాకర్ మాట్లాడుతూ కళాశాలలో పదిహేను సంవత్సరాలు అధ్యాపకుడిగా పనిచేయడం. ఈ ప్రాంతంతో, ఇక్కడి విద్యార్థులతో విడదీయరాని సంబంధం ఏర్పడడం జరిగిందని విద్యార్థులు ప్రణాళిక బద్దంగా చదివి ఉన్నత స్థానాలలో ఉండాలని ఈ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన అధ్యాపక బృందానికి, విద్యార్థులకి ధన్యవాదాలు తెలిపారు. బదిలీపై వెళుతున్న అధ్యాపకుడికి విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, అధ్యాపక బృందం ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సంజీవయ్య, అధ్యాపకులు భాస్కర్, సుమన్, జైపాల్‌రెడ్డి, నర్సయ్య, తిరుపతి, ప్రవీణ్, బాలకృష్ణరెడ్డి, పూర్వ విద్యార్థులు డేవిడ్, ఎండి అక్బర్, మోసిన్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## మూడు స్థానాలకు గల్ఫ్ కాంగ్రెస్ అధ్యక్షుడి ధరఖాస్తు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ గల్ఫ్ విభాగం అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్‌రెడ్డి ఎమ్మెల్యే టికెట్ కోసం బుధవారం హైద రబాద్ లోని గాంధీ భవన్‌లో ధరఖాస్తు చేసుకున్నారు. గల్ఫ్ కార్మిక కుటుంబాలు ఎక్కువగా ఉన్న జగిత్యాల, కోరుట్ల, వేములవాడ మూడు స్థానాలకు ధరఖాస్తు చేశారు. ఈ మూడు స్థానాలలో ఏదైనా ఒక టికెట్ తనకు గల్ఫ్ కోటాలో ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా నరేష్‌రెడ్డి మాట్లాడుతూ 15 లక్షల మంది గల్ఫ్ కార్మికులు, 15 లక్షల మంది గల్ఫ్ రిటనీలు, గల్ఫ్ కార్మిక కుటుంబ సభ్యులు కలిసి తెలంగాణలో ఒక కోటి మంది ఓటు బ్యాంకు ఉన్నదని అన్నారు. గల్ఫ్ కార్మికుల ప్రతినిధిగా ఎమ్మెల్యేగా గెలిచే సత్తా ఒక గల్ఫ్ బిడ్డగా తనకు ఉన్నదని, ప్రత్యర్థులకు దీటుగా ఖర్చు చేస్తానని నరేష్‌రెడ్డి అన్నారు.

# కొప్పుల ఈశ్వర్‌కు ఆర్యవైశ్యులు అభినందనలు

**ఎండపల్లి,ప్రభాతవార్త :**



ధర్మపురి అసెంబ్లీ స్థానానికి ఏడవసారి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎంపికైన కొప్పుల ఈశ్వర్‌కు ఆర్యవైశ్యులు కరీంనగర్‌లోని వారి స్వగృహంలో కలిసి అభినందనలు, శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మపురి దేవస్థానం డైరెక్టర్ జైన రాజమౌళి, ధర్మారం పట్టణ ఆర్యవైశ్యులు సిరిపురం గంగన్న, యంసాని మహేష్, జైన రాజు, బీరెల్లి హేమాద్రి మల్యాల శ్రీనివాస్, బెరెల్లి వెంకటేశం, పడకంటి నర్సయ్య, నల్మాసు భూషణం, ఈగం ప్రసాద్, గోలి కృష్ణమూర్తి, గుంత భాస్కర్, కొత్త రమేష్, గోలి సత్యం, యంసాని రమేష్, ఎలగందుల అశోక్, ముక్త రమేష్, కుంకుమల్ల లక్ష్మణ్, డా.రామన్న, చీకటిమల్ల సంతోష్, ఒజ్జెల శ్రీనివాస్, గోలి రాజేశం, బోనగిరి సత్యం, జైన ఈశ్వర్, కొల్లూరి కిషోర్, జైన చంద్, గుంత సతీష్, అర్వపెల్లి రవి, మల్యాల శంకరయ్య, మల్యాల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రయాన్-3 సురక్షితంగా చేరుకోవాలని బిసి నేతల పూజలు

**జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :**



చంద్రయాన్-3 సురక్షితంగా గమ్యస్థానం చేరుకోవాలని జగిత్యాల అభయాంజనేయ ఆలయంలో బిసి నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాబిల్లిపై విక్రమ్ ల్యాండర్ సురక్షితంగా దిగాలని కోరుతూ ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ చంద్రయాన్ ప్రయోగం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ప్రపంచం మొత్తం భారత్ వైపు చూస్తుందని, ఈ విజయంతో భారత్ విశ్వగురు స్థానం చేరుకుంటుందని వారు అన్నారు. చంద్రయాన్-3 విజయవంతం కావాలని భారతీయ పౌరులతో పాటు ప్రపంచం మొత్తం ఆకాక్షింస్తోందని, దీని కోసం భారత్‌లోని పలుచోట్ల ప్రజలు కులమతాలకు అతీతంగా తమ ఇష్టదైవాలను పూజిస్తున్నారని, ఈ క్రమంలో విక్రమ్ ల్యాండర్‌ను విజయవంతంగా చంద్రుడిపై దిగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల గంగాధర్ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :**

18సం.లు నిండిన ప్రతి ఒక్క యువతి యువకుడు ఓటరుగా తమ పేరు నమోదు చేసుకోవాలని ఇబ్రహీంపట్నం తహసీల్దార్ జి.ప్రసాద్, ఎంపిడిఒ ప్రభులు సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓటు హక్కుపై బుధవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులచే మండల కేంద్రంలో నిర్వహించిన అవగాహన ర్యాలీకి తహసీల్దార్ ప్రసాద్, ఎంపిడిఒ ప్రభులు జెండా ఊపి ప్రారంభించారు. ఇందిగాంధీ చౌరస్తా వద్ద ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులు వివరిస్తూ మానవ హారాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఏ.సంజీవ్, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రజల ఆశీర్వాదంతో ముందుకెళ్తా...నియోజకవర్గాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దుతా

**-బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్**

మెట్‌పల్లి రూరల్ – ప్రభాతవార్త :



వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరుపున కోరుట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలిచిన తాను ప్రజల ఆశీర్వాదంతో ముందుకెళ్తా కోరుట్ల నియోజకవర్గంను మరింత సుందరంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్‌కుమారు పేర్కొన్నారు.. కోరుట్ల నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత తొలిసారిగా నియోజక వర్గానికి వచ్చిన డా.కల్వకుంట్ల సంజయ్‌తో పాటు ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావులకు మెట్‌పల్లి మండలంలోని బండలింగాపూర్ గండి హనుమాన్ ఆలయం వద్ద బిఆర్ఎస్ శ్రేణులు బుధవారం ఘన స్వాగతం పలికారు. అనంతరం గండి హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ తన తండ్రి ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుతో కలిసి బిఆర్ఎస్ శ్రేణుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గండి హనుమాన్ ఆలయం నుండి పాతబస్టాండ్ వరకు బిఆర్ఎస్ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించగా దారి వెంట బిఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు పూలవర్షం కురిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ సేవ చేయాలనే ఉద్దేశ్యంతో నియోజకవర్గం నుంచి సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుల ఆశీస్సులతో బిఆర్ఎస్ అభ్యర్థిగా నిలబడిన తనను ప్రజలు ఆశీర్వాదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తనతో పాటు నియోజకవర్గంను అంటిపెట్టుకుని ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న తనయుడు డా.సంజయ్‌కుమార్‌ని ప్రజలు ఆశీర్వాదించి అత్యధిక మెజార్టితో గెలిపించాలని కోరారు. ఇట్టి ర్యాలీలో బిఆర్ఎస్ శ్రేణులు పలు చోట్ల టపాసులు పేల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలుపాల్గొన్నారు.

## ప్రభుత్వ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

మెట్‌పల్లి రూరల్ – ప్రభాతవార్త :

ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సేవలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి ఎలాల అంజిత్‌రెడ్డి తెలిపారు. బుధవారం మెట్‌పల్లి మండలంలోని ఆత్మకూర్ గ్రామంలోని ఆరోగ్య కేంద్రంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జలుగు, దగ్గు, జ్వరం, చర్మరోగ తదితర వ్యాధులకు పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేసి ప్రజలకు ఆరోగ్య సుత్రాలు తెలిపి వ్యాధులు రాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని అవగాహన కల్పించారు. ఈమేరకు వైద్యాధికారి మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యంలో దీర్ఘకాలిక వ్యాధులకు పరిష్కార మార్గాలున్నాయని ఆయుర్వేద మందులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యురాలు డా.నితిష, డా.క్రిష్ణవేణి, పార్మసిస్ట్ చిరంజీవి, ఆత్మకూర్ సర్పంచ్ సి.లావణ్య, ఎంపిటిసి టి.పుష్ప రాజిరెడ్డి, ఉపసర్పంచ్ శ్రీధర్, వార్డు మెంబర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## కలిసికట్టుగా పనిచేస్తే కోరుట్లలో బిజెపి జెండా ఎగురవేయడం ఖాయం

**-మహారాష్ట్ర యూవత్ మాల్ ఎమ్మెల్యే మధుకర్**

ఇబ్రహీంపట్నం – ప్రభాతవార్త :



బిజెపి కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేస్తే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగురవేయం ఖాయమని మహారాష్ట్ర యూవత్ మాల్ ఎమ్మెల్యే మధుకర్ బిజెపి కార్యకర్తలకు భరోసా కల్పించారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే ప్రవాస్ యోజనలో భాగంగా శక్తి కేంద్రం, బూత్ ఇంచార్జిల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి శ్రేణులకు, కార్యకర్తలకు దిశనిర్దేశం చేశారు. భారతదేశంలో నీతి నిజాయితిగా పరిపాలించే పార్టీ బిజెపి పార్టీ అని, గత 9సం.ల కాలంలో మోడీ భారతదేశాన్ని ప్రపంచంలో 5వ స్థానంలో నిలిపారాని గుర్తుకు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సురభి నవీన్, మండలాధ్యక్షుడు జట్టు జకరయ్య, జెఎన్.సునీత వెంకట్, సాంబారి ప్రభాకర్, చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్, గుంటుక సదాశివ్, ఉడుత రాజు, వై.బాలు, రణధీర్, వెంకటేష్‌యాదవ్, శ్రీధర్‌రెడ్డి, బొడ నవీన్‌రెడ్డి, మహేంధర్, మారుతి, జలంధర్, రాజేశ్వర్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## చల్మెడ వైపు వెళ్దామా... వద్దా...

**- అయోమయంలో బిఆర్ఎస్ నాయకులు**

**- ఎమ్మెల్యే చెన్నమనేని ఆదేశం కోసం ఎదురు చూపులు**

చందుర్తి, ప్రభాతవార్త.

వేములవాడ నియోజక వర్గ బిఆర్ఎస్ టికెట్ సిట్టింగ్ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబుకు కాకుండా చల్మెడ లక్ష్మీనర్సింహ రావుకు పార్టీ అధిష్టానం కేటాయించడంతో ఇప్పటి వరకు ఎమ్మెల్యే చెన్నమనేని వర్గంలో ఉన్న ఎంపిపి బైరగోని లావణ్య రమేష్, చందుర్తి మండల సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు, సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, మండల కో ఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్‌తోపాటు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సింగల్ విండో డైరెక్టర్లు బిఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మీనర్సింహ రావును కలిసేందుకు వెనుక ముందు అవుతున్నారు. ఎమ్మెల్యే రమేష్ బాబు ప్రస్తుతం జర్మనీలో ఉండటంతో రమేష్‌బాబు రెండు రోజుల్లో వేములవాడకు రానున్న నేపథ్యంలో ఎమ్మెల్యే అనుమతి లభించిన అనంతరం చల్మెడకు మద్ధతు తెలుపుతామని చందుర్తి మండల నాయకులు తెలిపారు. ఇప్పటికే కొంత మంది సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఇతర నాయకులు చల్మెడ లక్ష్మీనర్సింహ రావును కలిసి మద్ధతు ప్రకటించారు. ఏది ఏమైనా కొంత మంది నాయకులు ఎమ్మెల్యే రమేష్‌బాబు అనుమతి కోసం ఎదురు చూస్తున్నారు. పార్టీ అధిష్టానం నూతన అభ్యర్థి లక్ష్మీనర్సింహ రావుకు మద్ధతు ప్రకటించాలని కోరింది.

## కాంగ్రెస్ పార్టీ టికెట్‌కు దరఖాస్తు చేసుకున్న సుప్రీంకోర్టు న్యాయవాది

మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :

రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేయాలనుకునే అభ్యర్థుల నుంచి టిపిసిసి దరఖాస్తులు స్వీకరిస్తున్న నేపథ్యంలో మెట్‌పల్లి కాంగ్రెస నాయకుడు, సుప్రీంకోర్టు న్యాయవాది కొమొరెడ్డి కరంచంద్ బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో దరఖాస్తును సమర్పించారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి జోత్యక్క, నాయకులు రాజయ్య, ఎర్రోళ్ళ హన్మండ్లు యాదవ్, విజయ్ ఆజాద్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఈత చెట్లు నరికివేయడంపై ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు

మెట్‌పల్లి రూరల్ – ప్రభాతవార్త :

మెట్‌పల్లి మండలంలోని విట్టంపేట గ్రామంలో ఈత చెట్లను అక్రమంగా కొందరు నరికివేయడంపై మెట్‌పల్లి ఎక్సైజ్ కార్యాలయంలో అధికారులకు గీతా పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఫిర్యాదు పత్రం అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ తమ జీవనోపాధి అయినటువంటి ఈత చెట్లను గ్రామానికి చెందిన కొందరు అక్రమంగా జెసిబి ద్వారా తొలగించారాని చెట్లను తొలగించవద్దని చెప్పిన వినకుండా మమ్మల్ని బెదిరిస్తూ తొలగించారాని పేర్కొన్నారు. అక్రమంగా ఈత చెట్లను తొలగించి జీవనోపాధిపై దెబ్బ కొట్టిన వారిపై తగిన చర్యలు తీసుకోని తగిన న్యాయం చేయాలని ఇచ్చిన ఫిర్యాదు పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.రాజేశ్వర్, పెద్దరాజుగౌడ్, లింబయ్య, మల్కయ్య, ప్రకాష్, పెద్ద రాజేష్‌గౌడ్, రవి, నరేష్, సంఘ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి బిజేపి ప్రయత్నం

**-అడ్డుకున్న పోలీసులు**

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ మానకొండూర్ బిజేపి అసెంబ్లీ నియోజక వర్గ నేతలు ఆద్వర్యలో తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్‌లో గల మానకొండూర్ ఎమ్మెల్యే కార్యలయం ముట్టడికి ప్రయత్నంచేయగా,విషయం తెలుసుకున్న తిమ్మాపూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ,మానకొండూర్ సీఐ రాజ్‌కుమార్,ఎల్ యం.డీ,ఎస్ఐ ప్రమోద్ రెడ్డి,సిబ్బందితో కలిసి బిజేపి నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.అరెస్టు అయిన వారిలో ఇనుకొండనాగేశ్వర్ రెడ్డి,గడ్డం నాగరాజు,సొల్లు అజయ్ వర్మ,జిల్లా ఉపాధ్యక్షులు మాడ వెంకట్ రెడ్డి,బొంతల కల్యాన్,మండల అద్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి,నగునూరి శంకర్,ఏనుగుల అనిల్ తదితరులున్నారు.

## వాలీబాల్ క్రీడాకారులకు టీ షర్ట్స్ అందజేత

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



మండలంలోని రామకృష్ణ కాలనీ గ్రామానికి చెందిన వాలీబాల్ క్రీడాకారులకు బీఆర్ఎస్ పార్టీ గ్రామ యూత్ అద్యక్షులు కిన్నెర అంజి తన సొంత ఖర్చులు రూ.10 వేలతో ఎమ్మెల్యే చిత్రంలో ముద్రించిన టీ షర్ట్‌లను బహూకరించారు.వీటిని సర్పంచ్ మీసాల అంజయ్య,నుస్తులాపూర్ సొసైటీ చైర్మన్ గుజ్జుల రవిందర్ రెడ్డి చేతవారం మీదుగా బుధవారం క్రీడాకారులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,క్రీడాల్లో రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకరావాలని చెప్పారు.వ్యసనాల బాట పట్టకుండా క్రీడలను అలవాటు చేసుకోవాలని సూచించారు.టీషర్ట్స్ వాలీబాల్ బహుకరించిన కిన్నెర అంజిని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుజ్జుల ప్రణీత్ రెడ్డి,నాయకులు మాచర్ల అనిల్ గౌడ్,తూర్పాటీ అజయ్,సంపత్,క్రీడాకారులు తదితరులు పాల్గోన్నారు.

## చెరువు శిఖంను కబ్జాదారుల నుండి కాపాడాలని ఎమ్మార్వోకు కాంగ్రెస్ వినతి

తిమ్మాపూర్.ప్రభాత వార్త:



తిమ్మాపూర్ గ్రామ రెవెన్యూ పరిదిలో గల తుమ్మలకుంట చెరువు శిఖం సర్వే నంబర్ 447 లో గల 19 ఎకరాల తొమ్మిది గుంటల ప్రభుత్త భూమి స్దానిక ప్రజా ప్రతినిధులతో కబ్జాలకు పాల్పడిన తుమ్మలకుంట చెరువును అక్రమనకు గురి చేస్తున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకొని,తుమ్మలకుంట చెరువు సర్వే నిర్వహించి హద్దులు చూపాలని మండల కాంగ్రెస్ అద్యక్షులు మోరపల్లి రమణారెడ్డి అద్వర్యంలో తిమ్మాపూర్ తహసీల్దార్ కనకయ్య గారికి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ గంకిడిలక్ష్మారెడ్డి,యూత్ కాంగ్రెస్ అద్యక్షులు చిన్నబోయిన రవి,నాయకులు నగునూరి శ్రీనివాస్,రమేష్,రాజీరెడ్డి,కుమార్ చంద్రయ్య పాల్గోన్నారు.

# ఐఎన్‌టియూసి కాంట్రాక్ట్ కార్మిక సంఘం లో భారీగా చేరికలు

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే శ్రీధర్ బాబు**

రామగిరి-ప్రభాతవార్త



ఆర్జీ3 ఏరియాలోని ఏఎల్‌పి.ఓసిపి1,ఓసిపి2 లోని వివిధ విభాగాల నుండి మరియు ఏఐటీయూసి,ఐఎఫ్‌టీయూ యూనియన్ లకు సంబంధించి దాదాపు 120 మంది కాంట్రాక్ట్ కార్మికులు ఐఎన్‌టీయూసి కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఉడుత శంకర్,జిల్లా కార్యదర్శి బండారి కిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శ్రీధర్ బాబు,ఐఎన్‌టీయూసి నాయకులు జనక్ ప్రసాద్ సమక్షంలో ఐఎన్‌టీయూసి కార్మిక సంఘం లో చేరారు. వీరిని శ్రీధర్ బాబు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ కార్మికులు మాట్లాడుతూ మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఇటీవలె జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై మాట్లాడిన తీరు అదేవిధంగా కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన సందర్భంగా ఆకర్షితులయ్యామని తెలిపారు.ఎమ్మెల్యే శ్రీధర్ బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే నిరుద్యోగ సమస్యే ఉండదని గొప్పలు చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు ఆ ఊసే లేదని,కాంట్రాక్ట్ కార్మికుల ఉనికే కరువయ్యిందని అన్నారు.రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అప్పుడు కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేస్తామని,నిరుద్యోగ సమస్య ఉండదన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి యాదవ్,సీనియర్ నాయకులు వనం రాంచెందర్, బి.వి స్వామి గౌడ్,ఎంపిటీసి చిందం మహేష్,మైనారిటిసెల్ అక్బర్ అలీ,ఐఎన్‌టియూసి నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశంలోని ప్రతీ పల్లే బాగుపడాలనేదే బిజెపి లక్ష్యం

ముస్తాబాద్, ప్రభాతవార్త.



భారతీయ జనతా పార్టీ ప్రవాస్ యోజన కార్యక్రమం బిజెపి పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కస్తూరి కార్తీక్ రెడ్డి సభాధ్యక్షుడిగా స్థానిక ఎఎంఆర్ గార్డెన్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కర్ణాటక రాష్ట్రం బెంగళూర్ రూరల్ దొడ్డబాల్‌పుర ఎమ్మెల్యే ధీరజ్ మునిరాజ్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బిజెపి పార్టీ అగ్ర నాయకత్వం ఆదేశాల మేరకు సిరిసిల్ల జిల్లాలో గ్రామ, మండల, జిల్లా స్థాయి పార్టీ నాయకత్వ పని తీరును బూత్ స్థాయి కమిటీల నుంచి జిల్లా స్థాయి కమిటీలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, అగ్రనాయకత్వానికి తెలియజేయడమే నా పర్యటన నేపథ్యం అని తెలిపారు. అందులో భాగంగా ఇక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలకు, నాయకులకు పార్టీని విజయ తీరాలకు చేర్చడం ఎలా అనే అంశంపై కార్యకర్తలతో, నాయకులతో తన సందేహాన్ని వినిపించారు. కరోనా సమయంలో దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలో లేకపోతే ఇక్కడ ఇప్పుడు మనం ఉండేవాళ్లమో లేదో తెలియదని అన్నారు. దేశ ప్రజలకు ఉచితంగా వ్యాక్సిన్ వేయించిన ఘనత మోదీదన్నారు. పల్లెలు బాగుంటేనే రాష్ట్రాలు, దేశం బాగుంటుందనేది బిజెపి ఆశయమని, ఆ లక్ష్యంతోనే గ్రామ పంచాయతీలకు నేరుగా ఫిఫ్టీంత్ ఫైనాన్స్ నిధులను జమా చేస్తుందని అన్నారు. నియోజక వర్గంలో ఈ మండలంలో మహిళా నాయకులు, యువ కార్యకర్తలు ఎక్కువగా ఉండటం గర్వకారణమని అన్నారు. మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం పంతులు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను మండలంలోని ప్రతి గడపకు చేర్చాలని సభా వేదికగా కస్తూరి కార్తీక్ రెడ్డికి పలు మార్గ సూచించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి బలమని, గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెరుగు హన్మంతు గౌడ్, మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, లగిశెట్టి శ్రీనివాస్, కణమేని చక్రధర్ రెడ్డి, రమాకాంత్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి, అసెంబ్లీ కన్వీనర్ కరేడ్ల మల్లారెడ్డి, పార్లమెంట కో కన్వీనర్ ఆడెపు రవీందర్, పార్టీ వివిధ హోదాల్లో ఉన్న జిల్లా మండల నాయకులు, మహిళా నాయకురాల్లు, కార్యకర్తలు పాల్గొనగా, పార్టీలో ఎన్ని కుమ్ములాటలు ఉన్నా ఇది సరైన వేదిక కాదని, క్రమశిక్షణ కలిగిన పార్టీ భారతీయ జనతా పార్టీ అధికారమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని కోల కృష్ణ గౌడ్ సభా వేదికగా కోరారు. సభా వేదికను ఆద్యాంతం సొల్ల క్రాంతి ముందుండి నడిపించి, మండల కార్యకర్తల సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేసుకున్నారు.

# స్వంత ఖర్చుతో సంచార జాతులకు పట్టాల పంపిణీ చేసిన కెజిఆర్

ముస్తాబాద్, ప్రభాతవార్త.



మండలంలోని మోహినికుంట గ్రామంఒల మండల రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు, సర్పంచ్ వనజ దంపతులు సంచార జీవులైన పిట్టలవారికి నివేశన స్థలాల పట్టాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోతుగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మేరుగు రాజేశం గౌడ్ మాట్లాడుతూ మండలంలో సంచార జీవులైన పిట్టలవారికి ఓ ఊరు పేరు లేకుండా నిత్యం ఏదో ఊరికి సంచరిస్తూ పొట్ట పోసుకునే వారు. ఆపద సంపదల్లో వారి కుటుంబీకులు ఎక్కడెక్కడికో సంచారానికి వెళ్లడం వల్ల ఒకరికొకరు తోడుగా నిలిచే పరిస్థితి లేక నానా ఇబ్బందులు పడేవారు. వారి దీన స్థితిని చూసి చలించిన కల్వకుంట్ల గోపాల్ రావు (కెజిఆర్) వారందరినీ ఒక్క తాటిపైకి తెచ్చి సుమారు యాభై అయిదు కుటుంబాలకు ఓ కాలనీ ఏర్పాటు చేసి మీకు అండగా నిలుస్తానని తెలుపగా మోహినికుంట గ్రామంలో వారికి నాలుగు ఎకరాల భూమిని తన సొంత ఖర్చులతో కొని అక్కడ నివాసం ఉండేలా ఏర్పాటు చేశారని, వారు నివాసం ఉన్న ప్రాంతంలో నీరు అందించడానికి రెండు బోర్లు వేయించినా ఫలితం లేకపోవడం అపర భగీరథుడిలా పట్టువదలక మరో బోరు వేయించి వారికి నీటి సౌకర్యం కల్పించి, ట్యాంక్‌ను సైతం నిర్మించారని అన్నారు. సిసి రోడ్లు నిర్మించి ఓ కాలనీగా మార్చారని, సంచార జీవులకు గతంలో మాట ఇచ్చినట్లుగానే నివాస స్థలాల పట్టాలను యాభై అయిదు కుటుంబాలకు అందించడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ భూమి ప్రస్తుత మార్కెట్ విలువ ఎకరాకిని ఇరవై లక్షలకు పైగా ఉంటుందని, ఇంత గొప్పగా ఓ సంచార జీవుల గూర్చి ఆలోచించే నాయకుడు ఉండటం వారి అదృష్టం అన్నారు. కెజిఆర్ మాట్లాడుతూ నివాస స్థలాల పట్టాగలు ఇవ్వటమే కాదు మంత్రి కెటిఆర్ సహకారంతో రానున్న రోజుల్లో ప్రతి ఒక్క కుటుంబానికి పక్కా ఇళ్లు కూడా కట్టించనున్నామని తెలపడంతో లబ్ధి పొందిన సంచార జీవుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. సొంత స్థలాల పట్టాలు పొందిన ఆనందంతో కెజిఆర్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నారోజు సంధ్య, సతీష్, వార్డు సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస రావు, గ్రామస్తులు, తదితరులున్నారు.

# మెడికల్ సీటు సాధించిన విద్యార్థిని అభినందించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు

**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :**

మెట్‌పల్లి మండలంలోని వెంపేట గ్రామానికి చెందిన గాజంగి ఫణీంద్ర ఖమ్మం మెడికల్ కాలేజీలో సీటు సాధించగా అభినం దనలు తెలుపుతూ మాజీ సింగిల్ విండో చైర్మెన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేం ధర్‌రెడ్డి విద్యార్థి ఫణీంద్రను శాలువతో బుధవారం ఘనంగా సన్మానిం చారు. విద్యార్థి ఫణీంద్ర ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాం క్షించారు. ఈ కార్య క్రమంలో తల్లిదం డ్రులు నాగ రాజు-శైలజ, ఉపాధ్యా యులు, తది తరులు న్నారు.



రాజన్న సిరిసిల్ల వార్త

# రామగిరిలో పుట్ట మధుకు ఘన స్వాగతం

రామగిరి-ప్రభాతవార్త



పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ మంథని బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధుకు టికెట్ ప్రకటించిన తర్వాత తొలిసారి మంథని నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా రామగిరి మండలంలోని బిఆర్ఎస్ ప్రజా ప్రతి నిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. వాహనాలతో భారీ ర్యాలి నిర్వ హించి,మంగళహారతులు పట్టి పూల వర్షం కురిపించారు.దారివెంట పటాకులు కాల్చుతూ మంథని గడ్డపై ఎగిరేది గులాబీ జెండానే అంటూ నినాదాలు చేస్తూ ముందుకు సాగారు.అత్యంత మెజారిటీతో మంథని అభ్యర్థి పుట్ట మధును గెలిపించి చరిత్ర తిరగరాస్తామని బిఆర్ఎస్ నేతలు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జెడ్పీ చైర్మన్ జక్కు శ్రీ హర్షిణి రాకేష్,మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి రాజలింగు,పూదరి సత్యనారాయణ గౌడ్,జెడ్పీటీసీ శారద,వైస్ ఎంపీపీ కాపురబోయిన శ్రీదేవి భాస్కర్,టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శెంకేసి రవిందర్,సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి అస్సాం బిజెపి ఎమ్మెల్యే పరామర్శ

**-ఆర్థిక సహాయం అందజేత**

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం ఎలబాక గ్రామానికి చెందిన కోట శ్రీనివాస్ రెడ్డి ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందగా తమ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న అస్సాం రాష్ట్ర బిజెపి ఎమ్మెల్యే దామేశ్వర్ కొన్వర్ ఆ గ్రామానికి చేరుకుని మృతికి గల కారణాలను తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపి, మృతుని కుటుంబ సభ్యులకు పదివేల రూపాయలను ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, ఇల్లందకుంట మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, నాయకులు కోట శంకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నారాయణ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

చందుర్తి, ప్రభాతవార్త.

ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని మధ్యాహ్న భోజన వర్కర్స్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ అన్నారు. బుధవారం చందుర్తి మండల విద్యా వనరుల కేంద్రంలో కార్యాలయ సిబ్బంది గంగాధర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలీ చాలని వేతనాలతో అప్పులు చేసి పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని వడ్డిస్తున్నారని, ఇప్పటికైనా వారి శ్రమకు తగ్గ వేతనం ఇవ్వాలని అన్నారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి మధ్యాహ్న భోజన కార్మికులకు 2వేల రూపాయల వేతనాలను పెంచుతున్నామని జులై మాసంలో హామీ ఇచ్చారని, ఆ హామీని నేటి వరకు కూడా అమలు చేయడం లేదని అన్నారు. కోడి గుడ్లు, పప్పులు, కూరగాయల బిల్లులు రాక అప్పుల పాలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు పెంచాలని అన్నారు. లేనిచో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. కార్యక్రమంలో మర్రి విజయ, పిట్టల లచ్చయ్య, లింగంపల్లి లక్ష్మి, గడ్డం మల్లవ్వ తదితరులున్నారు.

# పబ్లిసిటీయా.. ప్రజల కోసమా..?

- నామమాత్రంగా పోలీస్ మీ కోసం కార్యక్రమం
- ప్రజలకు చేరని అవగాహన సదస్సు - పకడ్బందీగా చేపట్టాలంటున్న ప్రజలు

**కోనరావుపేట,ప్రభాతవార్త:** తెలంగాణ పోలీస్ ప్రజలకు మరింతా చేరువయ్యేందుకు, అత్యవసర సమయంలో పోలీస్‌ల సహాయం పొందేందుకు అవగాహన కార్యక్రమాలు చేసేందుకు వినూత్న కార్యక్రమాన్ని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టింది. పోలీస్ సేవల పై ప్రజల్లో మరింతా అవగాహన కల్పించేలా ' పోలీస్ మీ కోసం' అనే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. కానీ ఈ కార్యక్రమం కాస్త పోలీస్‌లు తుతూమాత్రంగా చేపట్టి చేతులు దులుపుకుంటున్నారు. ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమం పకడ్బందీగా చేపట్టేలా పోలీస్ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసినప్పటికి, సిబ్బంది మాత్రం గ్రామంలో పోలీస్ మీ కోసం కార్యక్రమం కాస్త ఫోటోలకు ఫోజులు ఇచ్చి, మమా అనిపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో 100 డయల్, పోలీస్‌స్టేషన్‌లో పోలీస్‌లు ప్రజలకు చేసే సేవల పై చట్టాల పై, నేరాల నియంత్రణ, సీసీ కెమెరాల ఏర్పాటు, దొంగతనాలను అరికట్టేందుకు తీసుకోవాల్సి న జాగ్రత్తలు, గంజాయి వాడకం, యువత చెడు మార్గం పట్టకుండా లాంటి వాటి పై ప్రజల్లో అవగాహన కల్పించేలా ఈ కార్యక్రమాన్ని ప్రజల వద్దకు తీసుకవచ్చారు. అందులో భాగంగా కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో మంగళవారం రాత్రి ప్రధాన కూడలి వద్ద ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం కొందరిని పోగు చేసి, ఫ్లెక్సీల వద్ద ఫోటోలు దిగడం


(ఫైల్ ఫోటో)

నిదర్శనంగా నిలుస్తుంది. పోలీస్ సేలలు మరింతా విస్తరించేలా, ప్రజలకు అవగాహన కల్పించాలంటే, ముందస్తుగా గ్రామంలో ప్రచారం చేసి, ప్రజలందరిని గ్రామ కూడలి వద్ద కార్యక్రమం నిర్వహించాల్సి ఉండగా, కేవలం ఫ్లెక్సీల వద్ద ఫోటోలు దిగడంతోనే సరిపెట్టుకున్నారు. కాగా స్థానిక ప్రజా ప్రతినిధులకు మాత్రమే సమాచారం అందించి, కార్యక్రమం చేపట్టే స్థలంలో ఉండే వారితోనే ఫోటోలు దిగి, కార్యక్రమాన్ని నామమాత్రంగా ముంగించుకోని వెళ్లుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, ప్రజలకు ఉపయోగ పడే కార్యక్రమం వారికి చేరేలా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# డబుల్ ఇంజన్ సర్కార్‌తో తెలంగాణకు ఉజ్వల భవిష్యత్తు... అస్సాం ఎమ్మెల్యే ధర్మేశ్వర్ కోన్వర్

- హుజూరాబాద్ నియోజకవర్గంలో ప్రతి ఇంట కాషాయి జెండా ఎగురవేయాలి



**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** దేశంలో బిజెపి మోడి ప్రభుత్వం పనితీరుకు అన్ని వర్గాల ప్రజలు జై కొడుతున్నారని, అందుకే రెండు పర్యాయాలు ఎకదాటిగా, కేంద్రంలో బిజెపికి అధికారం ప్రజలు కట్టబెట్టారని, దేశహితం కోసం తీసుకున్న అనేక నిర్ణయాలు అన్ని వర్గాల ప్రజలు స్వాగతిస్తున్నారని, దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న అనేక సమస్యలకు మోడి ప్రభుత్వం ముగింపు పలికిందని, ముఖ్యంగా 370 ఆర్టికల్, అయోధ్య రామమందిర నిర్మాణం, నేటి యూనిఫాం సివిల్ కోడ్ లాంటి అనేక సహసోపేత నిర్ణయాలను మోడి ప్రభుత్వానికే అమలు చేసిన ఘనత దక్కుతుందని బిజెపి అస్సాం రాష్ట్ర ఎమ్మెల్యే ధరేశ్వర్ కోన్వర్ అన్నారు. ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గ పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే ధర్మేశ్వర్ కోన్వర్ బుధవారం స్థానిక బిజెపి శ్రేణులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోన్వర్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ప్రజలపై పెట్టుకున్న నమ్మకాన్ని, విశ్వాసాన్ని వమ్ము చేయకుండా కేంద్రంలోని మోడి ప్రభుత్వం తొమ్మిదిన్నర ఏండ్లుగా అవినీతి రహిత విజయవంతమైన పాలన కొనసాగించిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రజలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ఎన్నేళ్లుగా బిజెపి ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నదని, ప్రధాని మోడి నాయకత్వానికి సువరిపాలనకు ప్రజలంతా సంపూర్ణ మద్దతు తెలియజేయడం సంతోషకరమన్నారు. బిజెపి మోడి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను నేడు దేశ దిశ, దశలను మార్చాయని, దేశ అభివృద్ది కోసం అన్ని విషయాల్లో ప్రపంచంతోని పోటి పడుతున్నదని, ఆ పాలన విధానాలతో దేశ ఖ్యాతి విశ్వసంలో మారుమ్రోగుతుందని ధర్మేశ్వర్ కోన్వర్ అన్నారు. 370 ఆర్టికల్, త్రిబుల్ తలాక్, అయోధ్య రామమందిరం, వన్ నేషన్-వన్ రేషన్, డిజిటల్ ఇండియా, విదేశాంగ విధానం, సిఏఏ, యూసిసి, మేక్ ఇన్ ఇండియా, నేషన్ హైవేస్, ఆత్మ నిర్భర్ భారత్, స్వచ్ భారత్, 2020 ఉచిత కరోనా వ్యాక్సిన్, 80కోట్ల మంది ఉచిత రేషన్, నూతన విద్య విధానం, ఆయుష్మాన్ భారత్ లాంటి అనేక నిర్ణయాలు దేశానికి ఎంతో మేలు చేసిందన్నారు. దేశంలో అన్ని రంగాలను మరింత బలోపేతం చేయడానికి మోడి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని ఎమ్మెల్యే ధర్మేశ్వర్ కోన్వర్ నేతలకు వివరించారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో బిజెపి ప్రభుత్వ చేపట్టిన అన్ని సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి తెలియజేయవల్సి న బాధ్యత మనందరిపైన ఉందన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి వ్యవహార శైలి సరిగ్గాలేదని, దౌర్జన్యాలు, బెదిరింపులను ప్రజలు అసహ్యించి కుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షుడు గంగిశెట్టి రాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్‌రావు, నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, నేతలు ఆకుల రాజేందర్, అప్పం మధు, పుప్పాల రఘు, జిల్లా సుధాకర్, ముత్యం రావు, కల్లెపు రేణుకతో పాటు అనేక మంది సీనియర్ బిజెపి నేతలు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందించాలి

- మంథని ఎమ్మెల్యే గుగ్గిళ్ల శ్రీధర్‌బాబు

**ధర్మపురి,ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం దళితబంధు,బిసి బంధు పథకాలను ప్రవేశపెట్టి వారి పార్టీ కార్యకర్తల్లో కొందరికి పంపిణీ చేస్తున్నారని,అలా కాకుండా ప్రతి నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని మంథని ఎమ్మెల్యే గుగిళ్ల శ్రీధర్‌బాబు డిమాండ్ చేశారు.ధర్మపురి మండల కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి బుధవారం పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో విఫలం అయ్యాయని విమర్శించారు.ధర్మపురిని యాదాద్రి తరహాలో అభివృద్ధి వరుస్తామని గత ఎన్నిలకు ముందు ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల ప్రచారంలో ధర్మపురికి 500 కోట్లు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి,ఇంత



వరకు హామీ నెరవేర్చలేదని అన్నారు.వేలాది కోట్ల రూపాయలతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించినప్పటికీ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే రైతులకు సరిపడే నీటి సరఫరా అందడం లేదని విమర్శించారు. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గినప్పటికీ కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్,గ్యాస్ ధరలు విపరీతంగా పెంచారని పేర్కొన్నారు. అంతకుముందు ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకొని పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు సంగనభట్ల దినేష్,శైలేందర్‌రెడ్డి,రాములు గౌడ్, శ్రీనివాస్, సింహరాశి ప్రసాద్, వేముల రాజేష్, అప్పం తిరుపతి,కుంట సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో భారీ వర్షం

- జల మయమైన లోతట్టు ప్రాంతాలు





**మంథని - ప్రభాతవార్త :** మంథని పట్టణంలో బుధవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షం పట్టణాన్ని అతలాకుతలం చేసింది. ఉదయం 5.30గంటల నుండి గంటపాటు కురిసిన భారీ వర్షంతో పట్టణంలోని లోతట్టు ప్రాంతాల్లోని ఇండ్లలోకి వరదనీరు వచ్చి చేరింది. డ్రైనేజీలు సక్రమంగా లేకపోవటంతో ఒక్కసారి కురిసిన భారీ వర్షానికి పలువీధుల్లోకి డ్రైనేజీ నీరు చేరింది. పట్టణంలోని సత్యసాయి నగర్‌లోని పలు ఇండ్లలోకి డ్రైనేజీ నీరు చేరటంతో ప్రజలు చాలా ఇబ్బ ందులకు గురైనారు. బస్టాండ్ అంతా జలమయమైపోయింది. పట్టణంలోని ప్రధాన రోడ్లన్ని జలమయమైపోయాయి. భగత్‌నగర్‌లోని పలు ఇండ్లలోకి డ్రైనేజీ నీరు చేరింది. కేవలం ఒక గ ంట సేపు కురిసిన వర్షానికే పట్టణం అతలాకుతలమై పోయింది. పట్టణంలోని డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవటంతోనే ఈ ప్రమాదం ఏర్పడిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన మున్సిపల్ అధికారులు పట్టణంలోని డ్రైనేజీ వ్యవస్థను బాగుచేసి వర్షంనీరు నేరుగా వెళ్లిపోయే విధంగా చూడాలని పట్ట ణ ప్రజలు కోరుతున్నారు.

# చంద్రయాన్-3 విజయవంతం పట్ల సంబురాలు




**కోరుట్ల, ప్రభాతవార్త:** ఇస్రో చంద్రుని పైకి పంపిన చంద్రయాన్ -3 విజయం పట్ల బీజేపీ కౌన్సిలర్ పెండెం గణేష్ ఆధ్వర్యంలో సంబురాలు జరుపుకొని, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రయాన్-3 విజయగీతిక వినిపించిందని, 140కోట్ల భారతీయుల కలల్ని నిజం చేస్తూ జాబిల్లిపై అడుగుపెట్టిందన్నారు. 15ఏళ్ల క్రితం చంద్రునిపై నీరుందని తేల్చి విశ్వ పరిశోధనల్లో కొత్త శ్వాస నింపిన భారత్ ఇప్పుడు చంద్రయాన్-3తో జాబిల్లిపై ఎవరూ వెళ్లని దారుల్లో వెళ్లి ఎవరూ చూడలేని దక్షిణ జాడల్ని ప్రపంచానికి చూపించిందన్నారు. బుధవారం సాయంత్రం 6.04గంటలకు ల్యాండర్ జాబిల్లిపై దిగ్విజయంగా కాలుమోపి, భారత వైజ్ఞానిక సత్తాను ప్రపంచానికి చాటి చెప్పిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాసం ప్రసాద్, కాసుల గంగాధర్, రంజిత్‌రావు, జక్కుల ప్రవీణ్, వినయ్, రంజిత్, సంజీవ్, రవి, నవీన్, సాయి, అభిషేక్, విశ్వేష్, ఉదయ్, సాయిచంద్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తా

- బిఆర్ఎస్ రాష్ట్రనాయకుడు చల్లా



**మంథని - ప్రభాతవార్త:** మంథని నియోజకవర్గం బిఆర్ఎస్ టికెట్ ఆశించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కాటారం సింగిల్‌విండో చైర్మన్ చల్లా నారాయణరెడ్డికి టికెట్ రాకపోవటంతో బుధవార ఆయన నియోజకవర్గంలోని కాటారంలో మాట్లాడుతూ త్వరలో తన భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తానని తెలిపారు. గత కొన్ని నెలల నుండి నియోజకవర్గంలో గడగడపకు పాదయాత్ర కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు చేరువైయ్యానని కెసిఆర్ జన్మదినం సందర్బంగా మృత్యుంజయ హోమం నిర్వహించి తాను అసెంబ్లీ ఎన్నికల బరిలో ఉంటానని త ప్రకటించానన్నారు. కాగా ఇటీవల ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన బిఆర్ఎస్ అభ్యర్ధుల లిస్టులో తన పేరు లేకపోవటంతో తీవ్ర మనస్థాపానికి గురైయ్యానని ఆయన అన్నారు. కాగా తన అభిమానులతో మాట్లాడి త్వరలో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తానని ఆయన తెలిపారు.

# భగవతిలో చంద్రయాన్-3 అవగాహన కార్యక్రమం

**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోట నుండి గత నెల 14న నింగిలోకి రివ్వున దూసుకెళ్లిన వ్యోమా నౌక దాదాపు 41 రోజుల ప్రయాణం అనంతరం బుధవారం జాబిల్లిపైన దిగేందుకు సన్నద్ధమైన సందర్భంగా స్థానిక భగవతి పాఠశాలలోని విద్యార్థులు చంద్రయాన్-3 ప్రయోగం పూర్తిగా విజయవంతం కావాలని ప్రత్యేక కార్యక్రమం ద్వారా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల వ్యవస్థాపకులు బి.రమణరావు, పాఠశాల డైరెక్టర్ బి.విజయలక్ష్మి మాట్లాడుతూ.. భావిభారత పౌరులుగా ఎదిగే విద్యార్థులు భవిష్యత్తులో ఇస్రో సైంటిస్టులను స్ఫూర్తిగా తీసుకోవాలని, సైన్స్, ప్రయోగాలపట్ల ఆసక్తి కనబరిచి సృజనాత్మక ప్రయోగాలను చేయాలని, భారతదేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలు చూసి గర్వపడేలా చేయాలని చెప్పారు.



ఉపాధ్యాయులందరూ తమ తమ తరగతులలో విద్యార్థులకు చంద్రయాన్ -3 ప్రయోగంపై అవగాహన కల్పించారు.

# దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న రాష్ట్ర ప్రభుత్వం

**- ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** దివ్యాంగుల జీవితాల్లో రాష్ట్ర ప్రభుత్వం వెలుగులు నింపుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఆర్ఆర్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన దివ్యాంగుల ఆదనంగా పెన్షన్ పెంపుదల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌తో కలిసి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పథకాల రూపంలో అన్ని వర్గాలకు ఆర్థిక లబ్ధిని అందజేస్తూ ముందుకు సాగుతున్నారని అన్నారు. పెరిగిన పెన్షన్‌తో దివ్యాంగుల కుటుంబాల్లో నూతన వెలుగు వచ్చిందని, దేశంలో ఎక్కడ లేని విధంగా దివ్యాంగులకు సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలవుతున్నాయని అన్నారు. పెద్దపల్లి నియోజక వర్గంలో 6080 మంది దివ్యాంగులకు పెంచిన పెన్షన్ అమలు జరిగిందని అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 97వేల మంది లబ్ధిదారులకు ఆసరా పెన్షన్ కింద ప్రతి నెల 22 కోట్ల పైగా నిధులు అందిస్తున్నామని అన్నారు. వీరిలో 13వేల మంది దివ్యాంగులు పెన్షన్



పొందుతున్నారని, వారికి ప్రభుత్వం వెయ్యి రూపాయల పెన్షన్ పెంచి జులై మాసం నుంచి 4016 రూపాయలు అందిస్తుందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ దివ్యాంగులకు పెన్షన్ పెంపు ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, పెద్దపల్లి ఎంపిపి స్రవంతి శ్రీనివాస్, సుల్తానాబాద్ ఎంపిపి బాలాజీ రావు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, ఎంపిడిఓలున్నారు.

# బిఆర్ఎస్‌కు భారీ షాక్

**- కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న మాజీ కార్పొరేటర్ - 500 మందితో కాంగ్రెస్‌లో చేరిక**

**- రామగుండంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం: జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ రామగుండంలో భారీ షాక్ తగిలింది. రామగుండం పాత 45వ డివిజన్ బిఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ దాసరి ఉమాదేవి సాంబమూర్తి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు 500 మంది అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో వారు చేరారు. స్థానిక లక్ష్మి ప్రసన్న ఫంక్షన్ హాల్‌లోజరిగిన కార్యక్రమంలో కార్పొరేషన్ 45వ డివిజన్ కార్పొరేటర్ దాసరి ఉమాదేవి సాంబమూర్తి 500 మంది అనుచరులతో కలిసి పెద్దపల్లి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌షింగ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం నియోజక వర్గంలో అవినీతిమయమైన బిఆర్ఎస్ పాలనతో ప్రతీ ఒక్కరూ విసుగు చెందారని అన్నారు. దాదాపు 25 సంవత్సరాలుగా తాను అధికారంలో లేకున్నా రామగుండం నియోజక వర్గంలోప్రజలకు ఏ ఆపద వచ్చిన తన శక్తికి మించి సహాయ, సహకారాలు అందించానని అన్నారు. నియోజక వర్గంలోని ప్రజలను తన సొంత కుటుంబ సభ్యులుగా చూసుకున్నానని అన్నారు. ఇక్కడ అధికారంలోకి వచ్చిన ప్రస్తుత ఎమ్మెల్యే కేవలం తన స్వార్థ ప్రయోజనాల కోసమే పని




చేస్తున్నారే తప్ప అభివృద్ధి, ప్రజల సంక్షేమాన్ని ఏనాడూ పట్టించుకోలేదని అన్నారు. రాబోయే ఎన్నికల్లో తనకు ఒకసారి అవకాశం కల్పిస్తే అభివృద్ధంటే ఏంటో చూపిస్తానని అన్నారు. రాబోయే ఎన్నికల్లో రామగుండంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసేందుకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని అన్నారు. పార్టీలోచేరిన వారిలో ఎండి.అలీ,చిలుముల సుధాకర్, బిట్ల బాలకిష్ట, పల్లె పర్వతాలు, పడాల శంకర్, రేణికుంట్ల రాజయ్య, కదర్ల శ్రావణ్, వేముల శ్రీనివాస్, అక్కు సతీష్, నీలం విజయ్, ముక్కెర శ్రావణ్, బండ్ల మల్లయ్య, ఓదెలు, రవి, ఉడే రాజలక్ష్మి, ముబీనా, బిట్ల శిరీష, వేముల జాహ్నవి తదితరులున్నారు. కార్యక్రమంలోకాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్త ఓటు హక్కును బీఎల్ఓల వద్ద నమోదు చేసుకోవాలి

**- తహశీల్దార్ ఇప్ప నరేందర్**

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండలంలోని పదిహేడు గ్రామాలకు చెందిన 18సంవత్సరాల వయస్సు నిండిన యువతీ యువకులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తహశీల్దార్ ఇప్ప నరేందర్ కోరారు. బుధవారం రోజున రెవెన్యూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బూత్ స్థాయి అధికారుల (బీఎల్ఓలు)తో తహశీల్దార్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకుల ఇంటింటికి, డోర్ డోర్‌టు సర్వే చేసి ఓటు హక్కు నమోదు చేయాలని బీఎల్ఓలను కోరారు. ప్రతి ఒక్కరు కూడా ఓటరు జాబితాలో తన పేరు ఉందేలా చూసుకోవాలన్నారు. గ్రామంలోని అంగన్‌వాడీ టీచర్లను బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు)గా నియమించిన విషయం తెలిసిందే. కొత్త ఓటు హక్కు నమోదు విషయంలో బూత్ స్థాయి అధికారులదే పూర్తి బాధ్యత ఉంటుందని తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓల సూపర్‌వైజర్లు పూదరి రాజు, ఎస్ స్వప్న, ఆఫీస్ సిబ్బంది, బీఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలపై నిత్యం పోరాటం చేస్తా

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజా సమస్యలపై నిత్యం పోరాటం చేస్తానని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి అన్నారు. బిజెపి రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు పెద్దపల్లి ఎమ్మెల్యే ముట్టడికి వెళ్తున్న క్రమంలో పెద్దపల్లి పోలీసులు ఆయనను గృహనిర్బంధం చేయగా, అనంతరం విలేకరులతో బుధవారం మాట్లాడారు. 1200 మంది బలిదానాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందని, ఇచ్చిన ఏ ఒక్క హామీలను నెరవేర్చకుండా సీఎం కెసిఆర్ స్థానిక శాసన సభ్యుడు ప్రజలను మభ్య పెడుతున్నారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధిచెబుతారని, ప్రజా సమస్యలపై నిరంతరం బిజెపి పార్టీ తరుపున పోరాటం చేయడానికి సిద్ధమని అన్నారు. సమావేశంలో కందునూరి ప్రమోద్, లింగంపల్లి కరుణాకర్, కల్వల శ్రీనివాస్ రెడ్డి, మెంగపల్లి శ్రీధర్, వైద్య తిరుపతి, గంగుల సంతోష్, ఎగురు రామస్వామి, జక్కుల శ్రీకాంత్, గజ్జెల శ్రీనివాస్, రాజేనిజర్ రెడ్డి తదితరులున్నారు.



# కరీంనగర్ వార్త

## సిపిజెట్ ఫలితాలలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులకు ర్యాంకుల పంట

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** మంగళవారం వెలువడిన సిపిజెట్ ఫలితాలలో ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల కరీంనగర్‌కు చెందిన పలువురు విద్యార్థినులు అత్యున్నత ప్రతిభ కనబరిచి వివిధ ర్యాంకులను సొంతం చేసుకున్నారు. ఎమ్.ఎ ఉర్దూ నందు సాబాసుల్తానా 1వ ర్యాంక, నిశత్ ఫాతిమా 2వ ర్యాంకు, బుష్రా ఫాతిమా 3వ ర్యాంకు, హసీనా జవేరియా 4వ ర్యాంకు సాధించారు. ఉర్దూ విషయం నందు మొదటి 100ర్యాంకులలో 22 ర్యాంకులు మహిళా కళాశాల విద్యార్థినులు సాధించడం విశేషం. అలాగే ఎమ్.ఎ. తెలుగు నందు నాజరిన్ 69వ ర్యాంకు, ఎమ్.ఎ. ఇంగ్లీష్ నందు ముస్కాన్ 175వ ర్యాంకు, ఎమ్.ఎ. ఎకనామిక్స్ నందు అక్షయ 38వ ర్యాంకు లక్ష్మి భవాని 53వ ర్యాంకు సాధించారు. అలాగే ఎమ్.ఎస్.సి. కెమిస్ట్రీ నందు సుబియా తహ్రీమ్ 3వ ర్యాంకు, మరియు ఎమ్.ఎస్.సి. ఫిజిక్స్ నందు సంధ్యారాణి 17వ ర్యాంకు సాధించారు. ఈ సందర్భముగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ టి.శ్రీలక్ష్మి మరియు పలువురు అధ్యాపకులు అభినందించారు.

## బిందేశ్వరీ ప్రసాద్ మండల్ 105వ జయంతిని విజయవంతం చెయ్యాలి

**- మండల్ రాష్ట్రీయ సమితి వ్యవస్థాపకులు గుంజపడుగు హరిప్రసాద్**



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** కరీంనగర్‌లో బుధవారం ఎంఆర్ఎస్ వ్యవస్థాపక నాయకుడు మేకల చంద్రశేఖర్ యాదవ్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల్ రాష్ట్రీయ సమితి వ్యవస్థాపకులు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ.. బిపి మండల్ 105వ జయంతి ఈనెల 25న ఉన్నందున ఈ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని, బీసీలకు 27 శాతం రిజర్వేషన్ రావటానికి విశేషంగా కృషి బిపి మండల్ జయంతిని ప్రతి జిల్లాలలో, ప్రతి మండలంలో జరిగే విధంగా బీసీ ప్రజాప్రతినిధులు ముందుండాలన్నారు. ఈ సమావేశంలో ఎంఆర్ఎస్ నాయకులు, బిసి కుల సంఘ నాయకులు కలర్ సత్తన్న, సింగిరాల వెంకటస్వామి, జక్కం సంపత్, తూల భాస్కర్‌రావు, సాదవేని వినయ్, కర్రె శ్రీనివాస్, శ్రీరాముల రమేష్, కుండా మల్లేషం, దాడి సంపత్ యాదవ్, గొల్లపల్లి సుధాకర్, శ్రీరాముల బాల సురేందర్, యాసం శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ అసెంబ్లీ టికెట్ కొరకు కోమటిరెడ్డి దరఖాస్తు

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** పిసిసి మెంబర్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి గాంధీ భవన్‌లో కరీంనగర్ అసెంబ్లీ టికెట్ కొరకు దరఖాస్తు చేసుకున్నారు. పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్ గౌడ్‌కు దరఖాస్తు ఫారాలను అందజేశారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. గత ముప్పై సంవత్సరాలుగా పార్టీ కోసం క్రమశిక్షణతో పనిచేయడమే కాకుండా గత తొమ్మిది సంవత్సరాలుగా పార్టీకి ఒక సైనికుడిలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ కరీంనగర్‌లో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం కోసం కృషి చేస్తున్న నాకు పార్టీ తప్పకుండా టికెట్ కేటాయిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

## గాంధీ చిత్రాన్ని వీక్షించిన 19618 మంది విద్యార్థులు

**- జిల్లా విద్యాశాఖ అధికారి సిహెచ్.జనార్దన్‌రావు**

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలకు చెందిన విద్యార్థుల కోసం గాంధీ చిత్రాన్ని ప్రదర్శించడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి సిహెచ్.జనార్దన్ రావు తెలిపారు. జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర, శ్రీనివాస, శివ, తిరందజ్ థియేటర్లలో, హుజురాబాద్‌లో నటరాజ్, అన్నపూర్ణ థియేటర్‌లలో శుక్రవారం గాంధీ చిత్రం ప్రదర్శించగా 1244 మంది విద్యార్థులు వీక్షించినట్లు, జిల్లాలో ఇప్పటివరకు 19618 మంది విద్యార్థులు గాంధీ చిత్రం వీక్షించినట్లు ఆయన తెలిపారు.



## స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

- పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి కుతాటి రాణా ప్రతాప్
- పిడిఎస్‌యు ఆధ్వర్యంలో జమ్మికుంటలో ర్యాలీ, ధర్నా

జమ్మికుంట, ప్రభాత వార్త:




తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి కుతాటి రాణా ప్రతాప్ మండిపడ్డారు. జమ్మికుంట పట్టణంలోని విద్యార్థులతో కలిసి గాంధీ చౌరస్తా నుండి బస్‌స్టాండ్ వరకు ర్యాలీగా వెళ్ళి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి కుతాటి రాణా ప్రతాప్ మాట్లాడుతూ.... పెండింగ్ లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని పిడిఎస్‌యు డిమాండ్ చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని గత మూడు సంవత్సరాల నుండి విద్యార్థులకు రావాల్సిన 5135 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల్లోని స్కాలర్‌షిప్ రాక సర్టిఫికేట్స్ కోసం విద్యార్థులు వెళితే ఆయా కళాశాల యాజమాన్యాలు డబ్బులు కడితేనే సర్టిఫికేట్లు ఇస్తామని తీవ్ర ఒత్తిళ్ళకు గురి చేస్తున్నారని అన్నారు. అలాగే ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు చేస్తామని చెప్పి కాలం వెల్లదీస్తున్నారే తప్ప ఇప్పటి వరకు అమలు జరిపిన దాఖలాలు లేవన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని పలుమార్లు విన్నవించుకున్న ఇప్పటి వరకు ఈ ప్రభుత్వం స్పందించలేదని అన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేని యెడల రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు గద్దం శ్రీకాంత్, మిడిదొడ్డి అజయ్, అరవింద్, రవితేజ, దొడ్డె రక్షిత్, ఆకునూరి సంతోష్, కొడారి అంజి, కార్తిక్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్ఈడి బల్బులు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్




జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 21వ వార్డు లో సబ్సిడీ మీద 3 సంవత్సరాల గల ఎల్ఈడి బల్బులను మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... పట్టణ పరిధిలో ఉన్న ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎల్ఈడి బల్బుల వల్ల ఇంటి యజమానికి విద్యుత్ ఆదా అవుతుందని అన్నారు. అలాగే విద్యుత్ ఆదా కోసం తయారు చేసిన కంపెనీ యాజమాన్యాన్ని చైర్మన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, సుదం సత్యం, వెంకటేష్, భూం రామకృష్ణ, కొలుగూరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**- కలర్ రేకుల తయారీ ఇండస్ట్రీ ప్రారంభం**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలో ప్రసాద్ రాఘవేంద్ర ఇండస్ట్రీస్ కలర్ రేకుల తయారీ ఇండస్ట్రీని మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, స్థానిక కౌన్సిలర్ పొనగంటి విజయ లక్ష్మి మల్లయ్య, రామడుగు రవీందర్ రావు, సరిత, కాటన్ మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చారీ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులు దుర్వినియోగం

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న 15 ఫైనాన్స్ నిధులు దుర్వినియోగం చేస్తున్నారని మీర్జంపేట్ ఎంపిటిసి గూడెపు జనార్ధన్ రెడ్డి అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం 30 వేల కోట్లు నిధులు మంజూరు చేయగా వాటిని ఎక్కడ వాడారో ఏం పనులు చేశారు. అడిగితే ఏ అధికారి చెప్పడం లేదని ఆయన అన్నారు. బుధవారం జరిగిన సర్వే సమావేశంలో లెక్కలు చెప్పడం లేదని సమావేశం నుండి బయటకు వచ్చి సమావేశ మందిరం ముందు బైఠాయించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం మేమే చేసినట్లు గొప్పలు చెప్పుకుంటుందని బిజెపి ఎంపిటిసి సర్వసభ్య సమావేశం నుండి వాకౌట్ చేశారు. దళిత బంధు బీసీ బంధ్వాని అన్ని ఇస్తామని ఆఫీసుల చుట్టూ ప్రజలను ప్రదక్షణలు చేయించడమే తప్ప వారికి చేసిందని ఏమీ లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలను నిర్వీర్యం చేసి ప్రైవేట్ పాఠశాలలు ప్రోత్స హిస్తున్నారని ఆరోపించారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన కాంట్రాక్టు కార్మికు సంఘం నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ను కాంట్రాక్టు కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం ఆర్జీ 2 ఏరియా ఉపాధ్యక్షులు సాదుల రాజేశం ఆధ్వర్యంలో సంఘం నాయకులు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా పూలబొకే అందజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను లేవనెత్తినందుకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. కలిసిన వారిలో రాసూరి శంకర్, డ్రైవర్ల విభాగం ఇన్‌ఛార్జి భాషబోయిన రవి కుమార్, వెంకటేష్, సుధాకర్ తదితరులున్నారు.

## కోకాపేటలో జరిగే పెరిక బహిరంగ సభను విజయవంతం చేయాలి

ఓదెల, ప్రభాత వార్త:



హైదరాబాద్ లోని కోకాపేటలో పెరిక కుల ఆత్మీయ భవన నిర్మాణ మహోత్సవం సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో వాల్ పోస్టర్లను జిల్లా అధ్యక్షులు గాండ్ల చంద్రశేఖర్, మీసా అర్జున్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కోకాపేటలో ఆదివారం ఆగస్టు 27న హైదరాబాద్ లోని కోకాపేటలో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ప్రెసిడెంట్ గాండ్ల చంద్రశేఖర్, పెరిక సంఘం సీనియర్ నాయకులు మీన అర్జున్ రావు, మాజీ ఎంపిటిసి బోడకుంట చిన్నస్వామి, ఓదెల పెరిక సంఘం ప్రెసిడెంట్ గోపతి ఎల్లయ్య, బోడకుంట నరేష్, బుద్దె కుమార్, చింతం వెంకటస్వామి, బుద్దె పోశెట్టి, బోడకుంట మహేందర్, మల్లయ్య, శంకరయ్య, మల్లయ్య, రవి, నరేష్, రామచంద్రం, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద యువతి వివాహానికి సహాయం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



యైటింక్లయిన్‌కాలనీకి చెందిన వొల్లాల జ్యోతి అనే యువతి వివాహానికి అభయ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధ వారం సహాయం అందజేశారు. ఈ సంద ర్భంగా ఆ యువతి ఇంటికి వెళ్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో చీర, నగదును అందజేశారు. దాతలు ముందుకు వచ్చిన సహాయం అందించాలని కోరారు. కార్యక్రమంలో అభయ చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ వెల్డి కవిత, అనంత రాములు, సంఘాల లలిత, మున్సిపల్ ఆఫీస్ టెక్నీషియన్ దాసరి శ్రీనివాస్, విజయ, జయ, జ్యోతి, బంధు మిత్రులున్నారు.




## గల్ఫ్ నుండి స్వగ్రామానికి చేరిన మృతదేహం

మల్యాల, ప్రభాత వార్త:



ఉపాధి నిమిత్తం ఊరు విడిచి గల్ఫ్ దేశానికి వెళ్ళిన మల్యాల మండలంలోని గొర్రెగుండం గ్రామానికి చెందిన తర్రె గంగారాజం (45) ఈనెల 19న అక్కడ జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కాగా మస్కట్ నుండి మృతదేహం బుధవారం స్వగ్రామం గొర్రెగుండెంకు చేరుకుంది. దీంతో ఆయన కుటుంబ సభ్యులు, కన్నీరు మున్నూరయ్యారు. మృతి చెందిన గంగరాజంకు భార్య ఇద్దరు కూతుర్లు ఉన్నారు.

## మున్నూరు కాపు సంఘం అధ్యక్షునిగా మల్లేశం

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ముదాం మల్లేశం, ఉపాధ్యక్షులుగా సంకుర్తి నరేష్, ప్రధాన కార్యదర్శిగా నల్ల అంజన్న, సంయుక్త కార్యదర్శిగా జవాజి లచ్చిరెడ్డి, కోశాధికారిగా జనగాం శ్రీనివాస్, సలహాదారులుగా ముకుంద నారాయణ, ముదాం రాజన్న, ముస్కు దేవయ్య, గాండ్ల అశోక్, సంకుర్తి భూమన్న తో పాటు మరో 8 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనట్లు సంఘం అధ్యక్షులు తెలిపారు.

## ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

మల్యాల, ప్రభాత వార్త:



చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ కి రెండవసారి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కి మల్యాల మండలం తాటిపల్లి గ్రామ బిఆర్ఎస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో సిఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే రవి శంకర్ ను కలిసి పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు జెజ్జంకి చిన్న దుర్గయ్య, ఉపాధ్యక్షులు నేరెళ్ల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి మెట్‌పల్లి మల్లయ్య, మాజీ అధ్యక్షులు రాయమల్లు నాయకులు ధర్మయ్య, కేశవులు కనకయ్య, దేవయ్య, కరుణాకర్ రెడ్డి, తిరుపతి, లక్ష్మణ్, శంకర్, సురేష్ పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్నకు అష్టోత్తర కలశాభిషేకం

మల్యాల, ప్రభాత వార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ఈనెల 17 నుండి ప్రారంభమైన శ్రావణ సప్తాహ ఉత్స వాలు బుధవారం ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి ఆలయంలో 108 అష్టోత్తర కలశాభిషేకం నిర్వహించారు. అంతేకాకుండా సహస్రనామార్చన తో పాటు శ్రీ వెంకటేశ్వర స్వామివారికి అమ్మవారికి అభిషేకార్చన, కుంకుమార్చన, ఒడి బియ్యం సహస్ర దీపాలంకరణ, గరుడ వాహన సేవ, మహదా ఆశీర్వాచనం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ట్రస్టీ మారుతి స్వామితో పాటు ఆలయ ఈవో, ఎంతఈవో, అధికారులు, పాలక మండల ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# మరో అవకాశమివ్వండి..అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతా

**- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.




గడిచిన నాలుగున్నరేళ్ల కాలంలో రామగుండం నియోజక వర్గాన్ని గణనీయంగా అభివృద్ధి పరిచానని, మరో అవకాశం ఇవ్వాలని రామ గుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కోరారు. అసెంబ్లీ ఎన్నికలకు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా తనకు టికెట్ కేటాయించిన సందర్భంగా గోదావరిఖని చౌరస్తాలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా తనపై నమ్మకంతో టికెట్ కేటాయించిన సిఎం కెసిఆర్, మంత్రులు కెటిఆర్, కొప్పుల ఈశ్వర్, హరీష్ రావు, ఎమ్మెల్సీ కవితకు కృతజ్ఞతలు తెలిపారు. చరిత్రలో ఏ పార్టీ ప్రకటించ చని విధంగా మొదటి విడతలోనే 115 మంది అభ్యర్థులను ప్రకటన, మూడు వందల కోట్ల పైచిలుకు నిధులతో రామగుండం నియోజక వర్గాన్ని అభివృద్ధి పరిచానని అన్నారు. ప్రజల అవసరాలను తీర్చే శాశ్వత నిర్మాణాలు, ప్రభుత్వ సంస్థలను ఏర్పాటు చేశారని అన్నారు. అందులో భాగంగానే మెడికల్ కళాశాల, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణాలను చేపట్టామన్నారు. గత ఐదు సంవత్సరాలలో చాలా అభివృద్ధిని సాధించామని, ఇంకా చేయాల్సింది ఎంతో ఉందని, కరోనా లాక్ డౌన్ కారణంగా అభివృద్ధి పనులు పూర్తి కాలేదని అన్నారు. మరింత అభివృద్ధి చేసేందుకై మళ్లీ ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని కోరారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతం ఉద్యమాలకు పురిటిగడ్డ అని, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఏ విధంగా నైతే పార్టీలకు, జెండాలకు అతీతంగా నాడు ఏ విధంగా ప్రోత్సాహం అందించారో, నేడు కూడా ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే ప్రజలకు మరింత సేవ చేస్తానని, అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రగతిని కోరుకునే ప్రతీ ఒక్కరూ బిఆర్ఎస్ పార్టీని బలపరిచి, కెసిఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రి చేయడానికి కంకణబద్ధు కావాలని పిలుపునిచ్చారు. పార్టీలో ప్రతి నాయకుడిని, కార్యకర్తలను కలుపుకు పోతానని, టికెట్ ఆశించి నాయకులను, కార్యకర్తలను ఏ విధంగానూ కించపరిచే విధంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టవద్దని కార్యకర్తలకు సూచించారు. సమావేశంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, జడ్పిటిసి ఆముల నారాయణ, టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్, టిబిజికెఎస్ నాయకులున్నారు.

# బహుజనులకు అండగా బిఎస్‌పి పార్టీ

**- రామగుండం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గోలివాడ ప్రసన్నకుమార్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

99శాతం ఉన్న బహుజనులకు బిఎస్‌పి పార్టీ అండగా ఉంటుందని పార్టీ రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి గోలివాడ ప్రసన్నకుమార్ అన్నారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రామగుండం నగర పాలక సంస్థ ప్రాంతం తెలం గాణలోనే అ త్యధిక రెవెన్యూ జనరేట్ చేసే ప్రాం తం అని




పారిశ్రామిక ప్రాంతంలోని ప్రజలు పరిశ్రమల వల్ల తీవ్ర అనారోగ్యాల భారీన పడుతున్నారని, ప్రజలు పరిశ్రమల కోసం తమ భూములను త్యాగం చేస్తే, ఇక్కడి ప్ర జలకు ఉద్యో గాలలో న్యా యం జర గలేదని, ఇక్కడ నుంచి వేల కోట్ల రూపాయలు పరిశ్రమల నుంచి రెవెన్యూ వస్తుంటే, ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని, ఈ ప్రాంతానికి తీరని అన్యాయం జరేస్తున్నారని అన్నారు. మన జీవితాలను బానిస బతుకులు చేసి నాయకులకు ప్రజలు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని, బిఎస్‌పి పార్టీ ఏనుగు గుర్తుకు ఓటు వేసి బహుజన రాజ్యాన్ని సాధించాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు చిలుక రాంమ్మూర్తి, సిరికొండ సది, జనగామ మల్లేష్, కాసర్ల పోషమల్లు తదితరులున్నారు.

# ప్రతి గడపకు సిఎం కెసిఆర్ సంక్షేమ పథకం

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గడపకు సిఎం కెసిఆర్ సంక్షేమ పథకం అందిందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో బుధవారం మార్కండేయ కాలనీలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో వికలాంగులకు ఆసరా ఫించన్ 3016 నుంచి 4016 రూపాయలకు పెంచిన ప్రొసిడింగ్ కాపీలను ఎమ్మెల్యే చందర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఇంట్లో సంక్షేమ పథకం లబ్ధిదారులున్నారని, ప్రతి ఇంటికి సంక్షేమం, ప్రతి ముఖంలో ఆనందం నింపు8తున్న ఘనత సిఎంకెసిఆర్‌కే దక్కుతుందని అన్నారు. నియోజక వర్గంలో 28,225 మంది ఆసరా ఫించన్ పొందుతున్నారని తెలిపారు. మంచిర్యాల సభలో సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్‌ను మరింత పెంచి అందిస్తున్నారని అన్నారు. సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న సిఎం కెసిఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సి న అవసరం మనందరిపై ఉందనని అన్నారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు జె.అరుణ శ్రీ, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు బాలరాజ్‌కుమార్, కల్వచర్ల క్రిష్ణవేణి, జనగామ కవితా సరోజిని, నీల పద్మ, మున్సిపల్ కమీషనర్ నాగేశ్వర్, సర్పంచ్‌లు, నగర పాలక అధికారులున్నారు.

# విద్యార్థులకు వైద్య పరీక్షలు

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో రాష్ట్రీ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు బుధవారం ఆర్‌బిఎస్‌కె వైద్యాధికారి ప్రభాకర్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల వయస్సుకు అనుగుణంగా బరువు, ఎత్తులను చూడటం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా విద్యార్థులకు తాత్కాలిక, దీర్ఘకాలిక వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థుల ఆరోగ్యానికి రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం పూర్తి భరోసాను కల్పిస్తోందని అన్నారు. పిల్లల్లో కనిపించే స్వల్ప అనారోగ్య లక్షణాలు, దర్ఘకాలిక వ్యాధు లుగా మారకుండా ఉండే దుకు ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు అందిస్తున్న ఆర్‌బిఎస్‌కె వైద్య సేవలు, విద్యార్థులకు శ్రీ రామ రక్షగా మారుతున్నాయని అన్నారు. రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం ద్వారా నిరంతరం వైద్య సేవలు అందిస్తున్నారని, వైద్య బృందాలు ప్రతి పాఠశాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, స్క్రీనింగ్ చేపడుతున్నారని, చందుర్తి ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు పుట్టుకతో వచ్చే లోపాలు గుర్తించడంతోపాటు వివిధ అనారోగ్య సమస్యలు ఉన్న విద్యార్థులను గుర్తించి, మెరుగైన చికిత్స కోసం ప్రత్యేక వాహనాల్లో సంబంధిత జిల్లా దావఖానాలకు తరలించడం జరుగుతుందని



అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విక్రుతి లక్ష్మినారాయణ, ఫార్మాసిస్ట్ సంధ్యారాణి, ఎఎన్ఎం దివ్య, ఆశా కార్యకర్త రేణుక, ఉపాధ్యాయులున్నారు.

# పెద్దపల్లి వార్త

## పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకొని పరిపాలన సాగించాలనుకోవడం పిరికిపందెల చర్య

గోదావరిఖని, ప్రభాతవార్త.



పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకని పరిపాలన సాగించాలనుకోవడం పిరికి పందెల చర్యని బిజెపి నాయకులు తెలంగాణ ప్రభుత్వాన్ని విమర్శించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి పిలుపు మేరకు స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడికి వెళ్తున్న బిజెపి కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు గుండబోయిన లక్ష్మణ్ యాదవ్, మాజీ ప్రధాన కార్యదర్శి పల్లికొండ నర్సింగ్‌లను ముందస్తు అరెస్ట్‌లో భాగంగా ఎన్టీపీసీ పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయినప్పటికీ బిజెపి నాయకులు కొంత మంది బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం గేట్ ముందు బైఠాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందస్తు అరెస్టులతో బిజెపి నాయకులను, కార్యకర్తలను అడ్డుకోలేరని అన్నారు. సిఎం కెసిఆర్ ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలన్నింటిని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వానికి చరమ గీతం పాడటానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారనిఅన్నారు. రానున్నది బిజెపి ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.

## బయో మెట్రిక్ విధానం పున: ప్రారంభం

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయం, డిపార్ట్‌మెంట్స్, ఆసుపత్రుల్లో విధులు నిర్వహించే అధికారులు, ఉద్యోగులు ఇకపై బయో మెట్రిక్ విధానంలో హాజరు నమోదు చేసుకోవాలని జిఎం చింతల శ్రీనివాస్ సూచించారు. బుధవారం బయో మెట్రిక్ హాజరు విధానాన్ని ఆయన పునర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బయో మెట్రిక్ విధానం ద్వారా మాస్టర్ పడేవారు కానీ కరోనా వైరస్ కారణంగా బయో మెట్రిక్‌ను తాత్కాలికంగా తొలగించామని, కార్పొరేట్ ఆదేశానుసారం ఏరియాలోని అన్ని డిపార్ట్‌మెంట్‌లలో బయో మెట్రిక్ హాజరు విధానంను పునర్ ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిజిఎం పర్సనల్ సిహెచ్.లక్ష్మీనారాయణ, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయప్రసాద్, ఐటి మెనేజర్ రాజేష్, ఎస్టేట్ మెనేజర్ బాలసుబ్రహ్మణ్యం, అడిషనల్ మెనేజర్ సాంబ శివ రావు, డిప్యూటీ పర్సనల్ మెనేజర్ నరేన్ చక్రవర్తి, సీనియర్ పిఓ బంగారు సారంగపాణి, శ్రావణ్ కుమార్, అధికారులు గుర్రం హనుమంత రావు, ఇతరులున్నారు.

## దేవాలయాలను దర్శించి పూజలు చేసిన ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.

తనకు అసెంబ్లీ టికెట్ ఇచ్చిన సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ బుధవారం స్థానిక స్టేడియం పక్కన గల జయ దుర్గా దేవి ఆలయంలో అమ్మవారిని, రామమందిరంలో అయ్యప్ప స్వామిని, సుందిల్లలోని లక్ష్మీనర్సింహ స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేసే అదృష్టాన్ని, ప్రజలకు సేవ చేసే శక్తిని ప్రసాదించమని వేడుకున్నారు. కాగా ఆలయ అర్చకులు దేవీ, దేవీతల శేష వస్త్రాలతో ఎమ్మెల్యే చందర్‌ను సత్కరించి, ఆశీస్సులందించారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించిన బిజెపి

**- పోలీసులకు కార్యకర్తల మధ్య తోపులాట**

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని బిజెపి శ్రేణులు ముట్టడించగా పోలీసులకు కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల సమయంలో అనంతరం అమలు చేస్తానని హామీ ఇచ్చి మోసం చేసిన సంక్షేమ పథకాలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి అసెంబ్లి కన్వీనర్ పెరుక శ్రావణ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. బిజెపి కార్యకర్తలు గేటు లోపలికి దూసుకెళ్లే ప్రయత్నంలో పోలీసులకు కార్యకర్తలకు మధ్య తోపులాట జరగడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కార్యాలయంలోకి చొచ్చుకవెళ్లి ప్రధానం ద్వారం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారిని పోలీసులు స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్‌యాదవ్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, రాష్ట్ర కిసాన్‌మోర్చా ఉపాధ్యక్షులు సింగిరెడ్డి క్రిష్టారెడ్డి, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, జిల్లా కోశాధికారి వైద రామనుజం, నాయకులు జాడి బాల్‌రెడ్డి, బత్తిని ప్రశాంత్, సుదర్శన్‌రెడ్డి, కొల అశోక్, మామిడిపల్లి చైతన్య, చిల్ల శ్రావణ్, గుర్రం సమర్, గుండేటి శివశంకర్, జిట్ట కుమార్, రొడ్డవేని రాజు, భైరగొని కిట్టుగౌడ్, రెండ్ల శ్రీనివాస్, తాటికొండ కుమార్, వడ్లూరి సుధాకర్, లింగంపల్లి కళ్యాణ్ ,వెంకటస్వామి, వీరేశం, సురేష్, మహేష్, రాము, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్‌కు ఘన స్వాగతం

**- బైక్ ర్యాలీలో భారీగా పాల్గొన్న ముత్తారం బిఆర్‌ఎస్ శ్రేణులు**

ముత్తారం, ప్రభాతవార్త.

మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ టికెట్‌ను పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్‌కు సిఎం కెసిఆర్ ప్రకటించిన సందర్భంగా హైదరాబాద్ నుంచి మంథనికి వస్తున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్‌కు కమాన్‌పూర్ మండలం గొల్లపల్లి వద్ద ముత్తారం బిఆర్‌ఎస్ శ్రేణులు బుధవారం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చేపట్టిన బైక్ ర్యాలీలో ముత్తారం మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా జడ్పీ చైర్మన్‌పుట్ట మధూకర్‌కు నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి టికెట్ వచ్చినందుకు ఆయనను అభినందించారు. కార్యక్రమంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి, జడ్పిటిసి చెలుకల స్వర్ణలత అశోక్ యాదవ్, సింగల్ విండో డైరెక్టర్లు గుజ్జ గోపాల్‌రావు, బిసి సెల్ అధ్యక్షులు చల్ల సమ్మయ్య, అల్లం నిర్మల పాపయ్య, కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బేధ



సంపత్, మల్యాల శంకర్, రాగుల రవి, రాజేశం, బాలమల్లు, అల్లం రాజేశం, సారయ్య, ఇనుముల కుమార్, అలువోజు రవి తదితరులున్నారు.

# చొప్పదండి వార్త

## గౌడ సంఘ భవనానికి నిధులు మంజూరు

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని రాగంపేట గ్రామ గౌడ సంఘ భవనానికి మిగులు నిధులను ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మంజూరు చేశారు. ఈ మేరకు బూర్గుపల్లిలోని తన నివాసంలో సంఘ నాయకులకు నాలుగు లక్షల రూపాయల ప్రొసిడింగ్‌ను అందజేశారు. రెండవసారి టికెటు ఎమ్మెల్యే సుంకెకు రావడంతో వారు ఆయనను కలిసి మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మామిడి లత రాజేశం, మండల పరిషత్ కో ఆప్షన్ జిల్లా ఫోరం అధ్యక్షులు ఎండిషఫిక్ రహ్మాన్‌పాషా, బిఆర్ఎస్ అధ్యక్షులు గోపు శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ గజ్జెల శంకర్, మార్కెట్ డైరెక్టర్‌దీటి మధు, గౌడ సంఘం అధ్యక్షులు ఎరుకల శ్రీనివాస్, ఉపాధ్యాక్షులు ముంజాల శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల సోషల్ మీడియా కన్వీనర్ దీకొండ రమేష్, నాయకులు కల్లెం రవీందర్ రెడ్డి, ఎరుకల సత్యనారాయణ, తీగల శ్రీనివాస్, పులి శ్రీనివాస్, తీగలవర్మారం, పులి రాజయ్య, తీగల మల్లేశం, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దీకొండ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# జిఎంను కలిసిన ఎస్సీ, ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎల్.వి.సూర్య నారాయణను ఎస్సీ, ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం 140/2018 బ్రాంచి కమిటీ సభ్యులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షులు బొక్కల శ్రీనివాస్, బ్రాంచి సెక్రటరీ జూపాక శ్రీనివాస్, కోశాధికారి ఈదునూరి మహేందర్, పానుగంటి రాయలింగు, రత్నం దేవదాస్, పర్స నాయక్, సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్ ఫిట్ సెక్రటరీ అరకాల శ్రీనివాస్ తదితరులున్నారు.

# డ్రోన్ల ద్వారా రసాయనాల పిచికారి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం దమ్మన్న పేట గ్రామంలో బుధవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఇఫ్కో యూరియా వారి ఆధ్వర్యంలో పంట పోలాలకు డ్రోన్ల సహాయంలో మందులు పిచికారి చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. రసాయనాల ఖర్చు మినహా, ఒక ఎకరానికి రూ. నాల్గు వందల ఖర్చుతో డ్రోన్ల సహాయంతో పంటపోలాల్లో మందును పిచికారి చేయవచ్చునని వివరించారు. దీని ద్వారా రైతులకు ఏలాంటి ప్రాణహాయి వుండదని, ఖర్చు కూడా ఆదా అవుతుందని, ప్రతీ ఒక్క రైతు డ్రోన్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొత్తింటి హన్మంతరెడ్డి, సీఈవో రాజిరెడ్డి, సత్యంరావు, పురం విష్ణులతో పాటు సహకార సంఘ సిబ్బందితో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# టెలికాస్టు ద్వారా విద్యార్థినిలు చంద్రయాన్ వీక్షిణ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



చంద్రయాన్ 3 విజయవంతంగా ల్యాండ్ కావడాన్ని గంభీరావుపేట మండలం నర్మాల సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థినిలు బుధవారం రాత్రి టెలికాస్టు ద్వారా వీక్షించారు. పాఠశాలకు చెందిన పెద్ద ఎత్తున విద్యార్థినిలు చంద్రయాన్ ల్యాండ్ కావడాన్ని శ్రద్దగా వీక్షించారు. పాఠశాల ప్రిన్సిపాల్ నిర్మల విద్యార్థులకు అనుగుణంగా టెలికాస్టు ద్వారా ప్రత్యక్షంగా చంద్రయాన్‌ను వీక్షించే విధంగా ఏర్పాట్లు చేశారు. ఇట్టి కార్యక్రమంలో పలువురు విద్యార్థినిలతో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# చంద్రయాన్ విజయవంతంపై బీజేపీ సంబరాలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



చంద్రయాన్ 3 విజయవంతంగా ల్యాండ్ కావడాన్ని హర్షిసూ బీజేపీ నాయకులు బుధవారం రాత్రి గంభీరావుపేట మండల కేంద్రంలో సంబరాలు జరుపుకున్నారు. స్థానిక అమరవీరుల స్థూపం ప్రధాన రహదారిలో బాణసంచా పేల్చి జయహో భారత్ అంటూ జాతీయ జెండాతో నినాదాలు చేశారు. చంద్రయాన్ విజయవంతానికి విశేష కృషి చేసిన శాస్త్రజ్ఞులకు కొనియాడుతూ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు గంట అశోక్, జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, నాయకులు పత్తి స్వామిరాజ్, వార్డు సభ్యులు రాజిరెడ్డి, కుశిగుంపుల రవిగౌడ్, రాజుగౌడ్, సర్వోత్తం, బోయన్నగారి శ్రీనివాస్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మిత్రబృందం ఆర్థిక సహాయం

చొప్పదండి ప్రభాతవార్త:



చిన్ననాటి మిత్ర బృందం చొప్పదండి పట్టణంలోని పొన్నం శ్రీనివాస్ అనారోగ్యంతో ఉండడంతో ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ మేరకు చిన్ననాటి మిత్రుడు స్వర్గీయ శివప్రతాప్ ముందడా జ్ఞాపకార్థం తన చిన్నకర్మ రోజున పొన్నం శ్రీనివాస్ ఊపిరితిత్తులు కిడ్నీ సమస్యతో బాధపడుతుండగా ఆయనకు 12వేల రూపాయల ఆర్థిక సహాయన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మున్సిపల్ కౌన్సిలర్ పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, హం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దనపురి సాగర్, శ్రీనివాస్ ముందడా, మనోజ్ ముందడా, రవికుమార్, రాఘవేందర్, ప్రశాంతి, పవని రెడ్డి, లక్ష్మణ్‌బాబు, జస్‌పాల్ సింగ్, గోవర్దన్, శ్రీనివాస్, రతన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన యువకుడు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణానికి చెందిన ఒక యువకుడు రక్తదానం చేసి అత్యవసర సమయంలో అదుకున్నారు. ఈ మేరకు కరీంనగర్ ఆసుపత్రిలో ఒక మహిళా గర్భిణిగా ఉండడంతో అత్య వసర సమయంలో రక్తం అవసరం ఉండగా చొప్ప దండికి చెందిన ముమ్మడి హిమాలయ్ తన పుట్టినరోజు సందర్భంగా ఒ పాజిటివ్ రక్తాన్ని రెండవసారి దానం చేసి విలువైన ప్రాణాలను కాపాడారు. అత్యవసర సమయంలో రక్తదానం చేసినందుకు బ్లెడ్ డోనేషన్ మోటివెటర్ సోషల్ అక్టివిటిస్ లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు గొల్లపల్లి నరేష్ రక్తదాతను అభినందించారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని కోరారు.

## నీలిమకు చెక్కును అందజేసుస్తన్నమీడియా అకాడమీ చైర్మెన్ అల్లం నారాయణ

**- జర్నలిస్టుల కుటుంబాలకు మీడియా అకాడమీ కొండంత అండ**

**- వివిధ కారణాల చేత మృతి చెందిన జర్నలిస్టు కుటుంబాలకు ఆర్థిక సహాయం**



వేములవాడ ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో వివిధ కారణాల చేత మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ బుధవారం ఆర్థిక సహాయం అందజేశారు. చెక్కుల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అథితిగా రాష్ట్రమంత్రి శ్రీనివాస్‌గౌడ్ పాల్గోన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జర్నలిస్టుల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలుపరుస్తుందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో జర్నలిస్టుల పాత్రను మరవలేమని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక వివిధ కారణాల చేత మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయంతో పాటు జర్నలిస్టు సతీమణికి 3వేల పెన్షన్ పిల్లలకు వెయ్యి చొప్పునపెన్షన్ సౌకర్యాలు కల్పించిందన్నారు.దేశంలోనే ఎక్కడలేని విదంగా జర్నలిస్టులకు భరోసా కల్పిస్తున్న ఏకైక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ చైర్మెన్ అల్లం నారాయణ మాట్లాడుతూ ఇప్పటివరకు తెలంగాణ జర్నలిస్టులకు 19 కోట్ల రూపాయల సంక్షేమ పథకాలను అమలుపరచామని పేర్కొన్నారు. కరోనా బారిన పడిన జర్నలిస్టులను ఆదుకొని దేశంలో ఆదర్శంగా నిలిచామన్నారు. ఈ కార్యక్రమంలో ఐ అండ్‌పిఆర్ కమిషనర్ అశోక్‌రెడ్డి, టియూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, రాష్ట్ర ఉపాధ్యాక్షులు గంగుల రాంగోపాల్, లాయక్‌పాషా, బిజిగిరి శ్రీనివాస్, సిరిసిల్ల మాజీ ప్రెస్ క్లబ్ అద్యక్షులు పాలమాకుల శేఖర్, తదితరులు పాల్గోన్నారు.

# వేములవాడ వార్త

## బిజెపి ఆద్వర్యంలో ఎమ్మెల్యే ఇల్లు ముట్టడి

వేములవాడ ప్రభాతవార్త:



బిజెపి రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు బుదవారం వేములవాడ ఎమ్మెల్యే ఇంటిని బిజెపి ఆద్వర్యంలో ముట్టడించారు. ఎమ్మెల్యే ఇంట్లోకి వెళ్లేందుకు బిజేపి నాయకులు ప్రయత్నం చేశారు. బిజేపి నాయకులకు పోలీసులకు తోపులాట జరిగింది. ఎమ్మెల్యే ఇంటిగేటు ముందు బైఠాయించి ప్లకార్డులతో నిరసన చేశారు. ఈ సందర్భంగా బిజేపి నాయకులు తుల ఉమ, రేగుల మల్లికార్జున్, ఎర్రం మహేష్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి దళితబందు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దరఖాస్తు పెట్టుకున్న ప్రతి ఒక్కరికి బిసిబందు ఇవ్వాలని అన్నారు. గృహలక్ష్మి పథకంలో ప్రతి ఒక్కరికి ఒకే దఫాలో డబ్బులు చెల్లించి, డబుల్‌బెడ్‌రూమ్‌ల నిర్మాణంలో ఇల్లు నిర్మాణం చేసి అందించాలన్నారు. నిరుద్యోగులు, అందరికి నిరుద్యోగ భృతి చెల్లించి ఇచ్చిన వాగ్దానాలను నిలుబెట్టుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గోన్నారు.

## గ్రంథాలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

ఆసిఫాబాద్ , ప్రభాతవార్త :



జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ కనక యాదవరావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో నిర్వహించిన సమావేశంలో హాజరై మాట్లాడారు. జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ఇందులో భాగంగా 9 శాఖా గ్రంథా లయాలకు, పాఠశాలకు సరిపడ పుస్తకాలు, దినపత్రికలు అందుబాటులో ఉంచేం దుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. పోటీ పరీక్షలకు సన్నద్ధ మయ్యే అభ్యర్థుల కొరకు అవసరమైన పుస్తకాలను తెప్పించడం జరిగిందని, త్వరలో నూతనంగా నిర్మిస్తున్న జిల్లా గ్రంథాలయం కార్యాలయాన్ని ప్రారంభించుకొని అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని 2023-24 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌లో పేర్కొన్న విధంగా నిబంధనలకు మేరుకు నిధులు ఖర్చు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి సభ్యులు, జిల్లా ఇంచార్జి డీఈఓ ఉదయబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల పోస్ట్‌కార్డు ఉద్యమంకు శ్రీకారం

జైనూర్, ప్రభాతవార్త :



సమగ్ర శిక్షణ ఉద్యోగులు రాష్ట్ర స్థాయి పిలుపు మేరకు సమగ్ర శిక్ష ఉద్యోగులకు పంపికి తగ్గ వేతనం ఉద్యోగ భద్రత తదితర డిమాండ్లతో ఉద్యోగులు పోస్ట్ కార్డు ద్వారా ముఖ్యమంత్రి కేసిఆర్, కేటిఆర్ ప్రభుత్వానికి పోస్టుకార్డు ఉద్యమానికి బుధవారం శ్రీకారం చుట్టారు. సీఎం కేసిఆర్ ఆర్థికశాఖ మంత్రి హరీష్‌రావుకు పోస్ట్ కార్డులు రాసి పోస్టు ఆఫీస్ బాక్సులో వేసినట్లు ఉద్యోగులు తెలిపారు. సమగ్ర శిక్ష పథక సంచాలకులు, పాఠశాల విద్యాకమిషన్‌నర్లు ఒకటే విన్నపం సుప్రీం కోర్టు తీర్పు 2018 అనుగుణంగా సమాన పనికి సమావన వేతనం కల్పిస్తూ ఉద్యోగ భత్ర కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సజిల్లా ప్రధాన కార్యదర్శి పవార్ తుకారాం, మండల సంఘం అధ్యక్షులు కృష్ణ, ప్రధాన కార్యదర్శి రవీందర్, గౌరవ అధ్యక్షులు వందన, సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు

వేములవాడ ప్రభాతవార్త:



వేములవాడ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం వేములవాడకి చెందిన కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్ దరఖాస్తు చేసుకున్నారు. బుధవారం హైద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దరఖాస్తు అంద జేశారు. వేములవాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ టికేట్ కేటాయిస్తే ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు సిద్దమన్నారు.

## చంద్రయాన్-3 విజయవంతం కావాలని భాజపా నాయకుల పూజలు

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ పట్టంలోని పాత హనుమాన్ మందిరంలో బుధవారం ఉదయం చంద్రయాన్-3లో భాగంగా విక్రమ్ ల్యాండర్ విజయవంతంగా ల్యాండ్ కావాలని కోరుతూ మహారాష్ట్ర ఎమ్మెల్యే బండి భావు భాంగ్డియా, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రవాస్ యోజనలో భాగంగా కాగజ్‌నగర్ పట్టణానికి విచ్చేసిన మహారాష్ట్ర ఎమ్మెల్యే బంటిభావు భాంగ్డియా మాట్లాడుతూ భగవంతుని కృప వల్ల విక్రమ్ ల్యాండర్ విజయవంతంగా ల్యాండ్ అవ్వాలని ఆకాంక్షించారు. ఇస్రో శాస్త్రవేత్తలు మరియు భారత ప్రభుత్వ కృషి వలన ప్రపంచ యువనిక పై భారతదేశ జెండా ఎగరవేయాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ వీరభద్రచారి, మహారాష్ట్ర ఓబీసి మోర్చా ఉపాధ్యాక్షులు రాజు భావు దేవతలే, అరుణ్‌లోయ, కొండ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టాస్క్‌పై అవగాహన సదస్సు

కాగజ్‌నగర్ టౌన్, ప్రభాతవార్త :



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం టాస్క్ రిజిస్ట్రేషన్‌పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.డి.లక్ష్మి నర్సింహం మాట్లాడుతూ డిగ్రీ విద్యార్థులకు ప్రైవేటు రంగంలో ఉద్యోగావకాశాలు కల్పించడానికి తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) విభాగాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులకు కావలసిన నైపుణ్య శిక్షణ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కాగజ్‌నగర్ ప్రభుత్వం డిగ్రీ కళాశాల టాస్క్ విభాగంలో రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా కళాశాలలో చదివే విద్యార్థులకు ప్రయోజనం చేకూరనున్నట్లు వివరించారు. అనంతరం టాస్క్ రీజనల్ కోఆర్డినేటర్ జి.సాయికుమార్, టాస్క్‌లో విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాలు వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల టాస్క్ కోఆర్డినేటర్ టి.దత్తాత్రేయ, అధ్యాపకులు డి. జనార్ధన్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు భూమిపూజ

**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :** ఆసిఫాబాద్ మండలంలో పలు అభివృద్ధి పనులకు ఎంపీపీ, మల్లికార్జున్ శ్రీకారం చుట్టారు. బుధవారం మండలంలోని అప్పపెల్లి గ్రామంలో సీసీ రోడ్డుకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అనంతరం మోతుగూడ పాఠశాలను పరిశీలించి విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులు, మధ్యాహ్నా భోజనంపై ఆరా తీశారు. పిల్లలకు చదువుతో పాటు నాణ్యమైన భోజనం అందించాలని ఉపాద్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బాబురావు, సువర్ణ, వినోద్, నాయకులు బద్రి సత్యనారాయణ, నంబయ్య, మురళికృష్ణ గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధుకు ఘనస్వాగతం



మంథని - ప్రభాతవార్త

బిఆర్ఎస్ పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థిగా పుట్ట మధును ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన అనంతరం తొలిసారిగా బుధవారం మంథనికి వస్తున్న సందర్బ ంగా నియోజకవర్గం ప్రారంభమైన కమాన్‌పూర్ మండలం గొల్లపల్లి నుండి మంథని వరకు బిఆర్ఎస్ శ్రేణులు బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దారి పొడవునా బిఆర్ఎస్ శ్రేణులు అభిమానులు పుట్ట మదుకు స్వాగతం పలికారు. కమాన్‌పూర్,, కల్వచర్ల, సెంటనరికాలని, బేగంపట, కూచ్‌రాజ్‌పల్లి, గంగాపురి, మంథని పట్టణంలో ఆయనకు కార్యకర్తలు ఘనంనగా స్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులతో నీరాజనాలు పలికారు. అదేవిధంగా దారివెంట ఉన్న మహానీయుల విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మదుకు సా ్వగతం పలకటానికి మంథని నియోజకవర్గంలోని కమాన్‌పూర్, రామగిరి, ముత్తారం, మంథని, కాటారం, మల్హార్, మహాముత్తారం, మహాదేవపూర్, పలిమెల మండలాల నుండి బిఆర్ఎస్ కార్యకర్తలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, భూపాలపల్లి జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిణితో పాటు బిఆర్ఎస్ ఎంపిపిలు, జడ్పీటీసీలు, సింగిల్‌విండో చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, మండల పార్టీ అధ ్యక్షులు, గ్రామశాఖ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**బహుజనులందరు ఏకం కావాలి**

– బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు

మంథని నియోజకవర్గంలో గత 40 సంవత్సరాల నుండి ఒకే కుటుంబం అధికారంలో ఉందని ఆకుటుంబం ఏలాంటి అభివృద్ధి చేయకుండానే ప్రజలనను మభ్యపెడుతూ ఓట్లు వేయించుకుంటుందని ఆకుటుంబాన్ని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తరమికొట్టాలని బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు అన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించిన అనంతరం మంథనికి వచ్చిన సందర్భంగా అంబేడ్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. కాం గ్రెస్ పార్టీ హయాంలో ఏమాత్రం అభివృద్ధి జరుగలేదని తాను నాలుగు సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే అన్నివిధాలుగా అభివృద్ధి చేశామన్నారు. ఎన్నికలు వచ్చాయంటే కాంగ్రెస్ నాయకులు మాయమాటలు చెప్పి ఓట్లు దండుకునే ప్రయత ్నం చేస్తారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. బహుజనులందరూ ఏకం కావాలని మంథనిలో బహుజనుల రాజ్యం తీసుకరావాలన్నారు. నియోజకవర్గం ప్రజలు ఒకసారి ఆలోచించి తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని కోరారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత హైదరారాబాద్‌లో మంథని ప్రాంత విద్యార్థులకోసం ఉచిత హస్టల్ వసతి కల్పిస్తానన్నారు. ఉన్నత చదువుల కోసం వారికి ఉచితంగా కోచింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. బహుజనులు అందరు ఏకతాటిపైకి రావాలన్నారు.

# సిఎం కెసిఆర్ తెలంగాణను ఎంతో అభివృద్ధి చేశారు

## ప్రతి పక్షాల మాటలు ప్రజలు నమ్మరు



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

సిఎం కెసిఆర్ తెలంగాణను ఎంతో అభివృద్ధి చేశారని మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.జిల్లా పరిషత్ క్యాంపు కార్యాలయంలో జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ విందు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొప్పుల ఈశ్వర్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు,జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్,కోరుట్ల ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్‌కుమార్.అనంతరం ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశీర్వాదంతో జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులుగా మరొకసారి అవకాశం కల్పించిన మంత్రి కొప్పుల ఈశ్వర్,జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్,యువ నాయకులు కోరుట్ల ఎమ్మెల్యే అభ్యర్థి డా.కె.సంజయ్‌కుమార్‌లను సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ రెండు చోట్ల పోటీ చేస్తున్నారని తెలువగానే గొంతులు చించుకుంటున్న తెలంగాణ కాంగ్రెస్,బిజెపి నాయకులు ముందు ఈ సమధానాలు చెప్పండి అని అన్నారు.2019లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్‌గాంధీ అమేథి నుంచి,వాయనాడ్ నుంచి ఎందుకు పోటీ చేశారని,1999 లోక్‌సభ ఎన్నికల్లో సోనియాగాంధీ అమేథి నుంచి,బళ్లారి నుంచి ఎందుకు పోటీ చేశారని,2014 లోక్‌సభ ఎన్నికల్లో ప్రధానమంత్రి మోడీ బరోడా నుంచి,వారణాసి నుంచి ఎందుకు పోటీ చేశారని ప్రశ్నించారు.రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధితో ప్రజల్లోకి ప్రతిపక్షాలు వెళ్లే పరిస్థితి లేదని అన్నారు.కేంద్ర ప్రభుత్వం అంబానీ,ఆదానీల అభివృద్ధి కోసమే పనిచేస్తుందని అన్నారు.మహిళా రిజర్వేషన్‌లపై కేంద్రం ఎందుకు స్పందించట్లేదని విమర్శించారు.తక్షణమే కేంద్రం మహిళా రిజర్వేషన్ బిల్లు పెట్టాలని,మహిళా రిజర్వేషన్ కోసం పోరాడుతున్న ఎమ్మెల్సీ కవితక్కకు యావత్ మహిళ లోకం అండగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి,గ్రంథాలయ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్,జెడ్పిటిసి సభ్యులు మండల పరిషత్ అధ్యక్షులు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,టిఆర్ఎస్ నాయకులు ,ప్రజ ాప్రతినిదులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తాం

**-ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించిన బిజెపి శ్రేణులు**



మిర్యాలగూడ క్రైం, అగస్టు 23 ప్రభాతవార్త

సంక్షేమ పథకాలు నిజమైన పేదలకు, అర్హులకు అందజేయాలని బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని బిజెపి శ్రేణులు ముట్టడించి ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు అధికార పార్టీ నాయకుల కార్యకర్తలకు మాత్రమే అందుతున్నాయని, నిబంధనలకు విరుద్ధంగా అధికారులు, అధికార పార్టీ నాయకులకు వత్తాసు పలుకుతున్నారన్నారు. నిజమైన పేదలకు ప్రభుత్వ పథకాలు అందని ద్రాక్షగా మారయన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తామన్నారు. పోలీసుల అండతో సమస్యలపై పోరాడుతున్న తమ నాయకులు, కార్యకర్తలపై నిర్బంధం కొనసాగిస్తున్నారని, ఇదీ మంచి పద్ధతి కాదన్నారు. పోలీసులు అరెస్ట్ చేసిన బిజెపి నాయకులను భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముట్టడికి భారీ ఎత్తున చేరుకున్న బిజెపి శ్రేణులు ఒక దశలో కార్యాలయ గేటు దూకి లోనికి ప్రవేశించేందుకు ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న పోలీసులు భాజపా నాయకులను అదుపులోకి తీసుకొని ఒన్‌టౌన్, టూటౌన్ స్టేషన్లకు తరలించారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ భూణావత్ రతన్‌సింగ్‌నాయక్, దొండపాటి వెంకట్‌రెడ్డి, రేపాల పురుషోత్తంరెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి ఎడ్ల రమేష్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కొండేటి సరిత, కన్మంతరెడ్డి అశోక్‌రెడ్డి, చల్లా సీతారాంరెడ్డి, చిల్లంచర్ల అబి, జవ్వాజి సత్యనారాయణయాదవ్, బంటు గిరి, కొండేటి శేఖర్, పెద్దబోయిన వెంకటరమణ చిలుకూరి శ్యామ్, నక్కా శ్రీనివాస్, దామోదర్‌రెడ్డి, చిర్ర సాంబమూర్తియాదవ్, పులి విద్యాసాగర్, జానకిరాంరెడ్డి,ఏడుకొండలు। తదితరులు పాల్గొన్నారు.

మంథని వార్త

## చంద్రయాన్ విజయం పట్ల హర్షం

మిర్యాలగూడ క్రైం, అగస్టు 23 ప్రభాతవార్త



ఇస్రో చంద్రయాన్ యాత్ర విజయవంతం కావడం పట్ల నియోజకవర్గ వ్యాప్తంగా యువత విద్యార్థులు వివిధ సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. చంద్రునిపై ప్రజ్ఞాన్‌రోవర్ సంరక్షితంగా దిగడం దేశానికి గర్వ కారణమంటూ మిఠాయిలు పంచి సంతోషం వ్యక్తం చేశారు. అగ్ర దేశాల నరసన భారత కీర్తీ పతాకం ఎగిరిందని కొనియాడారు. అనంతరం రూరల్ ఎస్ఐ నర్సింహులు మిఠాయిలు పంపిణీ చేశారు. సిబ్బంది

## స్వాగతానికి తరలివెళ్లిన గులాబి శ్రేణులు

త్రిపురారం,23ఆగష్టు,ప్రభాతవార్త:



వరుసగా రెండవసారి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు బిఆర్ఎస్ టికెట్ కేటాయించినందున మొదటిసారిగా బుధవారం నియోజకవర్గానికి వస్తున్న నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కు స్వాగతం పలికేందుకు మండలంలోని గులాబిశ్రేణులు బుధవారం భారీగా తరలి వెళ్లాయి.ఈ సందర్భంగా మండల కేంద్రంలో మండల పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలి నిర్వహించి నోముల భగత్ జిందాబాద్, కెసిఆర్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినదించారు. ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు నరేందర్, మాజి చైర్మన్ కామెర్ల జానయ్యలు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, డిసిసిడి డైరెక్టర్ ధనావత్ జయరాంనాయక్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పామోజు వెంకటాచారి,నాయకులు రాంచంద్రయ్య,మడుపు వెంకటేశ్వర్లు, దస్తగిరి,ఏఎంసి డైరెక్టర్లు తిక్కనబోయిన నాగరాజు యాదవ్, ధైద రవి,మహిళ అధ్యక్షురాలు మాద ధనలక్ష్మి, వనజ,సైదులు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

త్రిపురారం,23ఆగష్టు,ప్రభాతవార్త:



యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కుందూరు జయవీర్‌రెడ్డి బుధవారం మండలంలోని కంపసాగర్ గ్రామంలో ఇటీవల మరణించిన పడిశనబోయిన వెంకమ్మ దశదినకర్మ కార్య క్రమం లోపాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం అనా రోగ్యానికి గురైన పార్టీ కార్యకర్త ఎల్లావుల శీనును పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోడిమాల బుచ్చిరెడ్డి,వైస్ ఎంపిపి అవిరెండ్ల మట్టయ్య, పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య, మాజి సర్పంచ్ అక్కారెడ్డి, కొప్పు సత్యం, వెంకటయనయ, వేణుగౌడ్, కొండ బాస్కర్, నాగరాజు, శీను ఉన్నారు.

# కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

తుంగతుర్తి 23 ప్రభాతవార్త

ఈనెల 27న హైదరాబాద్‌లో మున్నూరు కాపు వసతి గృహం ట్రస్ట్ భవన్, మ్యాడం అంజయ్య ఏసి హాల్ కాచిగూడలో జరిగే మున్నూరు కాపు ప్లీనరీ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శి గాజుల మహేందర్ పటేల్ అన్నారు. బుధవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర జనాభాలో 24 శాతం పైగా జనాభా ఉన్న మున్నూరు కాపులకు విద్య, వైద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో సరైన ప్రాతినిధ్యం లేక వెనకబడి ఉన్నారని అన్నారు. మున్నూరు కాపులకు మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేసి ప్రతి ఏడాది 5 వేల కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలని ప్రతి జిల్లా కేంద్రంలో విద్యార్థిని, విద్యార్థుల హాస్టల్ భవనాల నిర్మాణం కోసం ఒక ఎకరా భూమి, రెండు కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిసి బంధు పథకంలో కూడా మున్నూరు కాపులకు అన్యాయం జరిగిందని అన్నారు. మన ఈ న్యాయపరమైన డిమాండ్ల సాధనతో పాటు త్వరలో జరిగే ఎన్నికల్లో మున్నూరు కాపుల ప్రాతినిధ్యం, రాష్ట్రంలో మున్నూరు కాపుల దశ దిశ



కార్యక్రమాల రూపకల్పన తదితర అంశాలపై ఈ ప్లీనరీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ మున్నూరు కాపు సభ్యులు హాజరై మున్నూరు కాపు ప్లీనరీని విజయవంతం చేయాలన్నారు.

## మున్నూరు కాపు ప్లీనరీ సమావేశాన్ని జయప్రదం చేయండి

తుంగతుర్తి 23 ప్రభాతవార్త

ఈనెల 27న హైదరాబాద్‌లో మున్నూరు కాపు వసతి గృహం ట్రస్ట్ భవన్, మ్యాడం అంజయ్య ఏసి హాల్ కాచిగూడలో జరిగే మున్నూరు కాపు ప్లీనరీ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శి గాజుల మహేందర్ పటేల్ అన్నారు. బుధవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర జనాభాలో 24 శాతం పైగా జనాభా ఉన్న మున్నూరు కాపులకు విద్య, వైద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో సరైన ప్రాతినిధ్యం లేక వెనకబడి ఉన్నారని అన్నారు. మున్నూరు కాపులకు మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేసి ప్రతి ఏడాది 5 వేల కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలని ప్రతి జిల్లా కేంద్రంలో విద్యార్థిని, విద్యార్థుల హాస్టల్ భవనాల నిర్మాణం కోసం ఒక ఎకరా భూమి, రెండు కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిసి బంధు పథకంలో కూడా మున్నూరు కాపులకు అన్యాయం జరిగిందని అన్నారు. మన ఈ న్యాయపరమైన డిమాండ్ల సాధనతో పాటు త్వరలో జరిగే ఎన్నికల్లో మున్నూరు కాపుల ప్రాతినిధ్యం, రాష్ట్రంలో మున్నూరు కాపుల దశ దిశ కార్యక్రమాల రూపకల్పన తదితర అంశాలపై ఈ ప్లీనరీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ మున్నూరు కాపు సభ్యులు హాజరై మున్నూరు కాపు ప్లీనరీని విజయవంతం చేయాలన్నారు.

## యాదాద్రీషుని సేవలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



యాదాద్రి భువనగిరి జిల్లా యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి సభ్యులు కడియం శ్రీహరి దర్శించుకున్నారు. ఈయనకు దేవస్థాన అధికారులు, అర్చకస్వాములు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. అధికారులు శ్రీస్వామి వారి ప్రసాదాన్ని నివేదించారు.

## రెండవ ఎఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

చిట్యాల, ఆగస్టు 23 ప్రభాతవార్త

రెండవ ఎఎన్ఎంలను తక్షణమే రెగ్యులర్ చేయాలని బిఎస్పీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విడుదల చేసిన ఎఎన్ఎం నోటిఫికేషన్‌ను రద్దు చేసి ఎటువంటి పరీక్షలు లేకుండా రెండవ ఎఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని ఆమె కోరారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని కెసిఆర్ హామీ ఇచ్చారని, ఆ హామీ నేటికీ నెరవేరలేదని విమర్శించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఎఎన్ఎంల ధర్నాకు హాజరై సంఘీభావం తెలిపారు.

## ట్రాఫిక్ పోలీసుల ఏర్పాటుకై వినతి

చిట్యాల, ఆగస్టు 23 ప్రభాతవార్త

జాతీయ రహదారిపై చిట్యాల ముఖ్య కూడలిలో ట్రాఫిక్ పోలీసులను ఏర్పాటు చేసేలా కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డిని సిపిఎం మండల నాయకులు నారబోయిన శ్రీనివాస్ కోరారు. గతంలో పోలీస్ స్టేషన్ చౌరస్తాలో అనేక రోడ్డు ప్రమాదాలు జరిగి మరణాలు సంభవించాయని ఎంతో మంది క్షతగాత్రులు అయ్యారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. స్థానిక పోలీస్‌శాఖ స్పందించి ట్రాఫిక్ సిబ్బందిని నియమించాలని ఆయన కోరారు.

## బిసిలకు అన్యాయం చేస్తున్న కెసిఆర్ ప్రభుత్వం

సూర్యాపేట రూరల్, ఆగస్టు 23 ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వంలో బిసిలకు తీరని అన్యాయం జరుగుతుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్యయాదవ్ అన్నారు. నల్లగొండ డిసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్ నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం బీసీలను చిన్నచూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బిసిలకు 50 శాతం రిజర్వేషన్ అని చెబుతూ నాటి నుండి అన్యాయం చేస్తూనే ఉందన్నారు. ఇకనైనా తెలంగాణ రాష్ట్రంలోని బిసిలు కండ్లు తెరచి రాజ్యాధికారం సాధించే దిశగా అడుగులు వేయాలన్నారు. సెప్టెంబర్ మొదటి వారంలో బిసిల యుద్ధభేరి మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సూర్యాపేట నియోజకవర్గంలోని ప్రజలు వట్టె జానయ్యను ఎమ్మెల్యేగా కోరుకుంటున్నారని తెలిపారు.

## సభ్యత నమోదు కార్యక్రమం చేపట్టిన బింగి శ్రీనివాసులు

రాజాపేట ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర అఖిల భారత పద్మశాలి సంఘం రూ.10 సభ్యత్వం కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాన్ని ముందుకు తీసుకెళ్లాలనే పట్టుదలతో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు చిక్క వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు బుధవారం రాజాపేట మండలం, చల్లూరు, కాల్వపల్లి గ్రామాలలోల చల్లూరు గ్రామ ఉప సర్పంచ్ బింగి శ్రీనివాస్ ఆధ్వరనంయలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో సాగింది. చల్లూరులో పెంట శ్రీహరి, పెంట దశరధ, కాల్వపల్లిలో పెంట సిద్ధులు, పెంట సత్యనారాయణ సభ్యత్వలు స్వీకరించినట్లు తెలిపారు.

## కళ్యాణ లక్ష్మి పథకం పేదింటి ఆడబిడ్డకు వరం

తుర్కపల్లి, ప్రభాతవార్త :



కళాణ లక్ష్మి పథకం పేదింటి ఆడబిడ్డకు ఒక వరమని ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల వెంకటాపూర్, దత్తాయపల్లి, గంధమల్ల, వీరారెడ్డిపల్లి, తిరుమలాపూర్, కొండాపూర్, వాసలమర్రి, గ్రామలలో కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదింటి బిడ్డలకు పెద్ద వరమని భారత దేశంలో ఎక్కడాలేని విధంగా ఒక తెలంగాణ రాష్ట్రంలో ఇంత మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి ఎల్లవేళలా రుణపడి ఉంటామని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు కల్లూరి ప్రభాకర్‌రెడ్డి, వెన్న కూచి రామ్మోహన్ శర్మ, నాగారం మహేందర్, జక్కుల శ్రీవాణి, వెంకటేష్, సాగర్ల వాణి పరమేష్, నాంసాని సత్యనారాయణ, పోగుల ఆంజనేయులు, ఎంపీటీసీలు గిద్దె కరుణాకర్, పలుగుల నవీన్, కుమార్, కానుగుంట శ్రీనివాస్ యాదవ్, బోర్రెడ్డి వనజ హనుమంతరెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరెందర్ రెడ్డి, టిఆర్ఎస్ యువనాయకుడు గట్టు తేజస్వీ నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన మున్సిపల్ చైర్మన్

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త ::

యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు, మున్సిపల్ మరియు ఐటీ శాఖ మంత్రి కే.తారక రామారావు,ప్రభుత్వ విఫ్ మరియు ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిల చిత్రపటాలకు బుధవారం స్థానిక పాలకవర్గం, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో బుధవారం కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. యాదగిరిగుట్ట మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.25కోట్ల నిధులు, మున్సిపల్ భవనానికి రూ.3.2 కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.

## ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్న తంగళ్ళపల్లి రవికుమార్

భువనగిరి ప్రభాతవార్త:



హైదరాబాద్ గాంధీభవన్‌లో భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు ఫారంను పీసీసీ డెలిగేట్ సభ్యులు తుంగళ్ళపల్లి రవికుమార్ అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏఐసీసీ, పిసిసి ఆదేశాల మేరకు బుధవారం భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని దరఖాస్తు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీబీనగర్ మాజీ జెడ్పిటిసి బసవయ్య, కొండమడుగు మాజీ సర్పంచ్ వేణు గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి నక్కల ఆదినారాయణ, భువనగిరి మాజీ మండల అధ్యక్షులు ఏనుగు ధర్మారెడ్డి, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు అచ్చయ్య గౌడ్, దయానంద్ చారి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ ఆశీస్సులు తీసుకున్న పైళ్ల శేఖర్‌రెడ్డి


భువనగిరి ప్రభాతవార్త:



తనమీద ఎంతో నమ్మకంతో అభిమానంతో మూడవసారి సైతం భువనగిరి నియోజకవర్గ బిఆర్ఎస్ పాఈర్ట అభ్యర్థిగా ప్రకటించిన ందుకు ప్రగతి భవన్‌లో జిల్లా మంత్రి జగదీశ్వర్‌రెడ్డితో కలిసి భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి పూల బోకెను అందజేసి కృతజ్ఞతలు తెలిపి, ఆశీస్సులను అందుకున్నారు.

## వరి పైరుపై కాండం తొలుచు, ఎండ తెగులు నివారణ చర్యలు చేపట్టాలి: ఏవో

రాజాపేట ప్రభాతవార్త:



వరి పైరుపై ఆశిస్తున్న కాండం తొలుచు, ఎండ తెగులు నివారణకు రైతులు తగు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారిని మాధవి తెలిపారు. బుధవారం పలు గ్రామాలలో పంటల పరిశీలన అనంతరం ఆమె రైతులకు తగు సూచనలు అందజేశారు. రైతులకు వరి పొలంలో కాండం తొలుచు పురుగు, బ్యాక్టీరియా ఎండ తెగులు గమనించినట్లు, కాండం తొలుచు పురుగు నివారణకు కార్టవ్ హైడ్రో క్లోరైడ్ 50 స్ప్రే 400 గ్రామ్స్ ఎకరానికి, బ్యాక్టీరియా ఎండ తెగులుకు హైడ్రో క్లోరైడ్ 600 గ్రామ్స్ ప్లస్ ప్లాంటోమైసిస్ 60 గ్రామ్స్ ఎకరానికి పిచికారి చేయాలన్నారు. రైతులు దంటు గుళికలు వేస్తున్నారని, దాని వలన పురుగు చనిపోవడం ఉండదని, లైసెన్స్ ఉన్న డీలర్ల వద్ద రైతు తీసుకోవాలని అగ్రికల్చర్ ఆఫీసర్ మాధవి సూచించారు.

# వికలాంగులకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం






**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**ధర్మపురి,ప్రభాతవార్త :** గత ప్రభుత్వాలు వికలాంగుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయని,వికలాంగులకు బిఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు అందించే పెన్షన్ రూ.3016 నుండి రూ.4016కు పెంచగా,అట్టి పెరిగిన పెన్షన్‌కు సంబంధించి నియోజకవర్గంలో అర్హులైన లబ్దిదారులు 5457 మందికి మంజూరి పత్రాలతో పాటు రూ.2 కోట్ల 19 లక్షల 15 వేల విలువగల చెక్కును మంత్రి అందజేశారు.అలాగే బిడి టేకెదారులకు పెన్షన్ మంజూరు పత్రాలతో పాటు చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వికలాంగులు తమను పెన్షన్ మంజూరు చేయమని ప్రభుత్వాన్ని అడగలేదని, ముఖ్యమంత్రి కెసిఆర్ వికలాంగుల సమస్యల్ని గుర్తించి వారికి మరింత అండగా ఉండాలని ఉద్దేశంతో పెన్షన్ మొత్తాన్ని పెంచారని పేర్కొన్నారు.రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలోని ఏ రాష్ట్రంలో అమలు అవడం లేదని అన్నారు. ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకంలో మైనార్టీలకు రిజర్వేషన్ సదుపాయం ఉంటుందని,అర్హులైన అందరికీ గృహలక్ష్మి పథకం ద్వారా లబ్ది చేకూరుతుందని పేర్కొన్నారు. కార్యక్రమానికి ముందు మంత్రి ధర్మపురికి చేరుకోగానే అంబేద్కర్ విగ్రహం వద్ద బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు.అనంతరం బైక్ ర్యాలీ నిర్వహిస్తూ దేవస్థానం వరకు వెళ్లగా,శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయాన్ని మంత్రి కొప్పుల ఈశ్వర్ దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డిని కలిసిన మండల బిజెపి నాయకులు




**కొడిమ్యాల,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా చొప్పదండి నియోజకవర్గంలోని బిజెపి సీనియర్ నాయకులు హైదరాబాద్‌లోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో భాజపా రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలవడం జరిగింది.గత 30 సంవత్సరాల నుండి పార్టీలో కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తలకు పార్టీ కార్యాలయంలో గాని అభివృద్ధి కార్యక్రమాల్లో గాని భాగస్వామ్యం చేయడం లేదు.ఈ విషయమై జిల్లా నాయకుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోతుంది.ఈ విషయంలో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తలు పార్టీ గుర్తించాలని పార్టీ పరంగా తగుచర్యలు తీసుకోవాలని పార్టీ కార్యకర్తలకు న్యాయం చేయాలని కోరారు.ఈ సందర్భంగా నల్లగొండ నర్సింహస్వామి చిత్రపటాన్ని ఇచ్చి సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి చొప్పదండి నియోజకవర్గ నాయకులు లింగంపెల్లి శంకర్,మాజీ జిల్లా కార్యదర్శి మెరుగు కిషన్‌గౌడ్,ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు అక్కపెల్లి రవీందర్,మాజీ మండల అధ్యక్షులు భూస గంగాధర్,మాజీ జిల్లా కార్యవర్గ సభ్యులు దురిశెట్టి కృష్ణ,మాజీ మండల బిజెపి ప్రధాన కార్యదర్శి చెన్న దేవేందర్,50 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెండవ ఓటరు జాబితా సవరణకు రాజకీయ పార్టీలు సహకరించాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**- ఓటరు జాబితా సవరణపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో రెండవ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు తమ సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్‌తో కలిసి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి హాజరైన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ డ్రాఫ్ట్ ఓటరు జాబితా హార్డ్ కాపీ, సాఫ్ట్ కాపీ పెన్ డ్రైవ్‌లను అందించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెండవ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ఎన్నికల కమీషన్ చేపట్టిందని, 1 అక్టోబర్ 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు. జిల్లాలో ఓటర్ల జాబితాపై వచ్చి అభ్యంతరాలు, నూతన ఓటరు నమోదు దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టి సెప్టెంబర్ 28లోపు పరిష్కరించి, అక్టోబర్ 4న తుది ఓటరు జాబితా విడుదల చేస్తామని కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీలు వెంటనే బూత్ లెవల్ ఏజంట్ల వివరాలు సంబంధిత ఈఆర్ఓలు, సహాయ ఈఆర్ఓలకు అందించాలని, వారితో కలిసి ఓటరు జాబితా పోలింగ్ కేంద్రాల వారీగా పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు ఉప్పు రాజ్‌కుమార్, మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, ముత్యం రావు, సంపత్ రావు, సత్తూరి అనిల్, అక్కపాక తిరుపతి, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, సి సెక్షన్ పర్యవేక్షకులు ప్రకాష్, ఎన్నికల డిటి ప్రవీణ్ తదితరులున్నారు.

## విరంచి స్వప్నికకు ధర్మపురిలో ఘన స్వాగతం



**ధర్మపురి,ప్రభాతవార్త :** కొద్దిరోజుల క్రితం షార్జాలో నిర్వహించిన ఆసియా యూనివర్సిటీ ఛాంపియన్‌షిప్ పోటీలో పవర్ లిఫ్టింగ్ విభాగంలో ధర్మపురికి చెందిన రంగు విరంచి స్వప్నిక బంగారు పథకాన్ని సాధించి బుధవారం ధర్మపురికి చేరుకోగా ఆమెకు యువకులు,విద్యార్థులు ఘన స్వాగతం పలికారు.స్వప్నిక ధర్మపురికి చేరుకోగానే వివిధ పాఠశాలల విద్యార్థులు,ఉపాధ్యాయులు,యువకులు ఘనంగా సన్మానించారు.అనంతరం పలు వీధుల్లో ర్యాలీ నిర్వహించి నంది విగ్రహం వరకు చేరుకున్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విరంచి స్వప్నిక సాధించిన విజయం దేశానికే గర్వకారణం అని అందుకు ప్రోత్సహించిన ఆమె తల్లిదండ్రులను, గత కొన్ని సంవత్సరాల నుండి ట్రెనింగ్ ఇస్తున్న ట్రైనర్ రాజేందర్‌ను అభినందించారు. అలాగే విద్యార్థిని విద్యార్థులు ఆమెను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.భవిష్యత్తులో ప్రపంచ ఛాంపియన్‌షిప్ పోటీలతో పాటు ఒలంపిక్ పోటీలో విజయం సాధించాలని ప్రోత్సహించారు.

# గృహలక్ష్మి పథకం వేగవంతం చేయాలి

**- అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి - అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలు,గృహ లక్ష్మిపథకం వేగవంతం చేసే దిశగా సంబంధిత అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దివాకర్ అన్నారు.బుధవారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలు,గృహలక్ష్మి పథకం,లైబ్రరీ రీడింగ్ రూమ్స్ అమలు తీరుపై సంబంధిత తహశీల్దార్లు, ఎంపిడివోలు, ఎంపివోలు, పంచాయతీరాజ్, ఇంజనీరింగ్ అధికారులు, లైబ్రరీ సెక్రటరీలతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో 173 గ్రామ పంచాయతీ భవనాలు మంజూరైనవని వాటి పురోగతిపై చర్చించడం జరిగిందని,ఇప్పటి వరకు 13 భవనాలు పూర్తిస్థాయిలో నిర్మించుకోగా మిగతావి వివిధ దశలలో పురోగతిలో ఉన్న పనుల వేగవంతం చేసే దిశగా అధికారులు ఆదేశించామని అన్నారు.గ్రామ పంచాయతీ బిల్డింగ్ నిర్మాణ పనులలో జగిత్యాల జిల్లా ప్రథమ స్థానంలో నిలపాలని మనసుపెట్టి పనిచేస్తే ఎటువంటి పనినైనా గడువు తేదిలోగా పూర్తి చేయవచ్చని తెలిపారు.అలాగే జిల్లాకు 31 లైబ్రరీలు (రీడింగ్ రూమ్స్) మంజూరైనవని ఇందులో 6 పూర్తి చేయగా మిగతావి పురోగతిలో ఉన్నవని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్,పంచాయతీ రాజ్ ఈఈ రహీముద్దీన్,ఆర్ అండ్ బిఈఈ శ్రీనివాస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీకి మాజీ ఎమ్మెల్సీ సంతోష్‌రెడ్డి రాజీనామా

**కరీంనగర్, ప్రభాతవార్త:** మాజీ ఎమ్మెల్సీ సంతోష్‌కుమార్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. బుధవారం స్థానిక ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన ముఖ్యమంత్రి కేసిఆర్ పార్టీలో చేరిన తర్వాత తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడం బాధ కలిగిందని చెప్పారు. కరీంనగర్ ప్రజలు మార్పు కోరుకుంటున్నట్లు స్పష్టం చేశారు. బిఆర్ఎస్ పార్టీలో స్థానిక నాయకులు సైతం తగిన ప్రాధాన్యత ఇవ్వని కారణంగానే రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు. తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎలాంటి అవినీతి లేని నాయకునిగా కొనసాగుతున్నానని, ప్రజల ఆశీస్సులు ఉంటే కరీంనగర్ నుండి బరిలో నిలిచి విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. పదిహేను రోజుల్లో తన సన్నిహితులు, అనుచరులతో చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆహ్వానిస్తే చేరడానికి సిద్ధంగా ఉన్నానని వెల్లడించారు. బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి 2018 అసెంబ్లీ ఎన్నికలతో పాటు మున్సిపల్ ఎన్నికల్లో తమ వంతు కృషి చేశామని వెల్లడించారు. బిఆర్ఎస్ పార్టీలో సరైన ప్రాధాన్యత లేదని, చాలామంది అసంతృప్తితో ఉన్నట్లు వెల్లడించారు. స్మార్ట్ సిటీ నిధులతోనే కరీంనగర్ అభివృద్ధి చెందుతుందని, అయిన కూడా అంతర్గత రోడ్లు ఇప్పటికీ అలాగే ఉండడం దురదృష్టకరం అన్నారు.



# కరాటే లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించిన జేసి శ్యాం ప్రసాద్ లాల్



**ఓదెల, ప్రభాత వార్త:** పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ కరాటే పోటీలో ప్రతిభ కనబర్చిన ఓదెల జెడ్‌పిహెచ్ఎస్ విద్యార్థులను అభినందించి క్రీడలతో పాటు విద్యతో సైతం రాణించాలని విద్యార్థులకు ఆయన సూచించారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ లు సంపత్ కుమార్, సెన్సాయి కల్వల రమేష్‌లు కరాటే పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థుల గురించి అదనపు కలెక్టర్ కు వివరించారు. జాతీయ స్థాయి తొలి కరాటే పోటీలు మంచిర్యాల జిల్లా మందమర్రిలోని పద్మశాలి భవన్‌లో ఆగస్టు 20న నిర్వహించగా, ఓదెల జడ్‌పిహెచ్ఎస్ విద్యార్థులు తేజస్వీని అండర్ 13 బాలికల విభాగంలో ప్రథమం, ఎం. సాత్విక ద్వితీయ స్థానం సాధించగా, అండర్ 17 సంవత్సరాల విభాగంలో చందన ప్రథమస్థానం, అండర్ 12 బాలికల విభాగంలో ఎ. హర్షిక్షేత ప్రథమ, ఎం. సౌజన్య ద్వితీయ స్థానం, అండర్ 11 సంవత్సరాల బాలికల విభాగంలో జి. శృతి ప్రథమ, ఎల్. శరణ్య ద్వితయ స్థానం, అండర్ 14 సంవత్సరాల బాలుర విభాగంలో ఎం. తరుణ్ ప్రథమస్థానం సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్‌డివో మధు మోహన్, ఆశాదపు సారయ్య, పాఠశాల హెచ్ఎం శోభారాణి, విద్యా కమిటి చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.